


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప అన్నమయ్య

బుధవారం | 11 ఫిబ్రవరి 2026

పేజీలు 8




## రాష్ట్ర సమస్యలపై పార్లమెంటులో గళమెత్తిన కడప ఎంపీ

**పులివెందుల మేజర్ న్యూస్:** విభజన చట్టం హామీ మేరకు కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు, కడప-బెంగుళూరు రైల్వే లైన్ త్వరగా నిర్మాణం, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కు పర్యావరణ అనుమతులు, రాష్ట్ర బడ్జెట్‌లో పోలవరం జాతీయ ప్రాజెక్టుకు నిధులు, రాష్ట్రంపై పెరుగుతున్న అప్పుల అంశం, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వద్దు అని అలాగే వీబీజీరామ్ స్కీం (ఉపాధి హామీ) రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేని కారణంగా ఈశాన్య రాష్ట్రాలకు కేటాయిస్తున్నట్లుగా ఆంధ్రప్రదేశ్ కు కూడా ఈ నిధులు కేంద్రం 90 శాతం, రాష్ట్రం 10 శాతం ఖర్చు చేసే విధంగా కేటాయించాలని లోక్ సభలో మాట్లాడిన పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి గళమెత్తారు.

# ప్రకృతితో మైత్రి

## విజయంతో స్నేహం



**-ప్రకృతి వ్యవసాయానికి చిరునామాగా గన్నం శ్రీనివాసులు**

**-కడప జిల్లాలో ఆదర్శ రైతు విజయం**

కడప జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:

వైయస్ఆర్ కడప జిల్లా,కలసపాడు మండలం,అక్కిసిద్దుపల్లి గ్రామం ఆదర్శ రైతు విజయగాథ వైయస్ఆర్ కడప జిల్లాలో ప్రకృతి వ్యవసాయం అంటే ముందుగా గుర్తుకు వచ్చే పేరు గన్నం శ్రీనివాసులు. డిగ్రీ పూర్తి చేసి చిన్న ఉద్యోగం చేస్తూ సాధారణ రైతు స్థితి నుంచి మోడల్ రైతుగా ఎదిగిన ఆయన ప్రయాణం, నేటి రైతులకు ఒక జీవంత ప్రేరణగా నిలుస్తోంది. రసాయన ఎరువులు, పురుగుమందుల మిగతా 2లో




### ఉల్లిపాయల వ్యాపారం ముసుగులో

# గంజాయి స్మగ్లింగ్

**- గుట్టురట్టు చేసిన జిల్లా పోలీసులు**

**- రూ.44.65 లక్షల విలువైన 179 కేజీల గంజాయి స్వాధీనం**

**- అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి వెల్లడి**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** జిల్లాలో మాదకద్రవ్యాల రవాణాపై ఉక్కుపాదం మోపుతున్న పోలీసు యంత్రాంగం మరో భారీ గంజాయి స్మగ్లింగ్‌ను ఛేదించింది. ఉల్లిపాయల వ్యాపారం ముసుగులో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి తరలిస్తున్న ముఠాను మదనపల్లె తాలూకా పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మంగళవారం జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మీడియాకు వెల్లడించారు. డీఎస్పీ మహేంద్ర పర్యవేక్షణలో మదనపల్లె తాలూకా సీఐ కళా వెంకటరమణ,సిబ్బందితో కలిసి సోమవారం సాయంత్రం తిరుపతి ప్రధాన రహదారిలోని యర్రగానిమిట్ట వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఆ సమయంలో నంబర్ లేని లగేజీ ఆటోను తనిఖీ చేయగా, పైన ఉల్లిపాయల బస్తాలు పేర్చి, కింద ఉన్న తొమ్మిది ఉల్లిపాయల బస్తాల్లో దాచిన దాదాపు 179 కేజీల గంజాయి బయటపడింది. దీని విలువ సుమారు రూ. 44,65,000గా అంచనా వేశారు. మిగతా 2లో



# మానవ జీవితంలో భాగమైన ఇంటర్నెట్

## నేడు సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవం

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 11వ తేదీ సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఫిబ్రవరి 11వ తేదీ ప్రపంచవ్యాప్తంగా 180 దేశాలు సేఫర్ ఇంటర్నెట్ డేని పాటిస్తున్నాయి. ఈ దినోత్సవం ఈ యేటి నినాదం 'మెరుగైన ఇంటర్నెట్ కోసం కలిసి రండి'. ఈ దిశలో 'డిజిటల్ వ్యక్తిగత డేటా పరిరక్షణ నియమాలు-2025' ముసాయిదాను ప్రజా సంప్రదింపుల కోసం భారత ప్రభుత్వం జనవరిలో విడుదల చేసింది. ఫిబ్రవరి 18 వరకు సూచనలు స్వీకరిస్తారు. వ్యక్తిగత సమాచార గోప్యత పౌరుల ప్రాథమిక హక్కుగా ఈ నియమాలు గుర్తిస్తాయి. అభ్యంతరకర సమాచారం, చిత్రాలు, వీడియోలను ఇంటర్నెట్, ఆన్లైన్ ప్లాట్ ఫామ్ల నుండి తొలిగించమని కోరే హక్కును డిజిటల్ వ్యక్తిగత డేటా పరిరక్షణ చట్టం-2023 సెక్షన్ 12 (3) కల్పిస్తుంది. ఇతర దేశాల్లో, ముఖ్యంగా యూరోపియన్ యూనియన్లో గోప్యతా చట్టాల కింద గుర్తించబడిన కీలకమైన హక్కు ఇది. ఉల్లంఘనలపై రూ. 50 కోట్ల జరిమానా విధించే అధికారం 'డేటా పరిరక్షణ బోర్డుకు' ఉంటుంది. అంతేగాక, బాలల సమాచారాన్ని ఉపయోగించాలంటే తల్లిదండ్రుల అనుమతి తప్పనిసరి. బాలల వ్యక్తిగత గోపనీయతకు, భద్రతకు నష్టం కలిగించేట్లు సమాచారాన్ని దుర్వినియోగం చేస్తే రూ. 200 కోట్ల జరిమానా విధించే అధికారం కూడా బోర్డుకు ఉంది. అనేక రూపాలలో బాలలు, మహిళలపై జరిగే హింసలో ఇటీవల అదనంగా చేరింది-సాంకేతిక (డిజిటల్) జెండర్ హింస. అభ్యంతరకర నగ్న చిత్రాలతో వేధింపులు (ఇమేజ్ బేస్డ్ అబ్యూజ్), బాలికలపై నేరాలు కొన్ని సార్లు వారి ఆత్మహత్యకు దారితీస్తున్నాయి. ఆస్ట్రేలియా, బ్రిటన్, దక్షిణ కొరియా వంటి దేశాలు ఆన్లైన్లో అభ్యంత రకర ఫోటో, వీడియోల తొలగింపు సులభతరం చేయడానికి ఎన్నో చర్యలు తీసుకున్నాయి. ఇందు కోసం ఆస్ట్రేలియా ప్రపంచంలోనే మొదటిగా 'ఇ-సేఫ్టీ కమిషనర్' అనే వ్యవస్థను చట్టబద్ధంగా నియమించింది. బ్రిటన్ 'రివెంజ్ పోర్న్ హెల్ప్ లైన్' రెండు లక్షల పైచిలుకు అభ్యంతర ఫోటోలను తొలగించింది. కొరియా మిగతా 2లో



సూర్య www.suryaa.com



## నేక్ నామ్ ఖాన్ కళాక్షేత్రాన్ని ప్రైవేట్ పరం చేయడం తగదు

**-ఎంఆర్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ దస్తగిరి**



**కడప టౌన్, మేజర్ న్యూస్ :** నగరంలోని నేక్ నామ్ ఖాన్ కళాక్షేత్రంను ప్రైవేటుపరం చేయడం తగదనిమైనార్టీ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు షేక్ దస్తగిరి, మైనార్టీ నాయకులు జాకీర్ అలీ తెలిపారు.మంగళవారం స్థానిక వైయస్సార్ ప్రెస్ క్లబ్ లో వారు మీడియాతో మాట్లాడుతూ కడప నగరంలోని నేక్ నామ్ కళాక్షేత్రాన్ని కార్పొరేషన్ అధికారులు, మేయర్ కలిసి ప్రైవేట్ పరం చేయాలని చూస్తున్నారన్నారు. వీటి విలువ ప్రస్తుతానికి చాలా ఎక్కువ ఉన్నప్పటికీ వాటిని దక్కించుకోవడానికి ప్రైవేట్ వారు పోటీపడుతున్నారు. కార్పొరేషన్ అధికారులు ప్రైవేటుపరం చేయడానికి ఉత్సాహ పడుతున్నట్లు తెలుస్తోంది.ఈ స్థలాని పేద ప్రజలకు చాలా ఉపయోగపడుతున్నాయి. ముఖ్యంగా నేక్ నామ్ కళాక్షేత్రం చేనేత వర్గాలు, అన్ని రకాల కళాకారులకు ఉపయోగపడుతుంది.వీటన్నిటిని పేద, దళిత వర్గాలను దూరం చేయడానికి ధనాపేక్షతో అధికారులు ప్రైవేట్ పరం చేస్తున్నారని తెలిపారు. ప్రైవేట్ పరాని విరమించుకోవాలని లేదంటే అన్ని వర్గాలను కలుపుకొని ఉద్యమానికి సిద్ధపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రఫీక్ ఖాన్, అష్రఫ్ అలీ ఖాన్, అబ్దుల్ కరీం, సత్తార్, దళిత నాయకులు జేవి రమణ, అయ్యవారయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ఉత్తీర్ణత సాధించాలి

**- స్పెషల్ ఆఫీసర్ అమరనాథరెడ్డి**



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె ఆదర్శ పాఠశాలను మంగళవారం స్పెషల్ ఆఫీసర్ డిఎల్డిఓ అమరనాథరెడ్డి టెన్త్ క్లాస్ విద్యార్థుల అభ్యసనా స్థాయిని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెన్త్ క్లాస్ విద్యార్థులు పరీక్షల్లో కార్పొరేట్ పాఠశాలకు దీటుగా 100% ఉత్తీర్ణతే లక్ష్యంగా కష్టపడి చదవాలని ప్రతి విద్యార్థికి ఉన్నత చదువులకు ఈ టెన్త్ క్లాస్ విజయ సోపానంగా నిలుస్తుందని ప్రతి విద్యార్థి పోటీ తత్వం పెంచుకొని పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపరచాలని సూచించారు. టెన్త్ క్లాస్ విద్యార్థులకు సంబంధిత సబ్జెక్టుల ఉపాధ్యాయులు వారి సందేహాలను దగ్గరుండి పరిష్కరించి టెన్త్ లో ప్రతి విద్యార్థి తమ ఫలితాలు సాధించడానికి ప్రత్యేక భాధ్యత తీసుకోవాలని ప్రిన్సిపల్ హేమంత్ కుమార్ కు సలహా ఇచ్చారు.

## మిలిటరీ స్కూల్ ఇంటర్వ్యూకి ఎంపికైన విద్యార్థి



**కలికిరి మేజర్ న్యూస్:** రాష్ట్రీయ మిలిటరీ స్కూల్ ఇంటర్వ్యూకి కలికిరి శాంతినికేతన్ కోచింగ్ సెంటర్లో శిక్షణ పొందిన బి చరణ్ ఎంపికయ్యాడు. కాళహస్తికి చెందిన ఈ విద్యార్థి సైనిక్ స్కూల్ ప్రవేశానికి శాంతినికేతన్ కోచింగ్ సెంటర్లు శిక్షణ పొంది పరీక్షలు వ్రాయగా రాష్ట్రీయ మిలిటరీ స్కూలుకు ఇంటర్వ్యూ కి ఎంపిక అయినట్లు కోచింగ్ సెంటర్ కరస్పాండెంట్ ప్రతాప్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ శివ ప్రసాద్ లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు బి కోదండపాణి, నాగమణి, ఉపాధ్యాయులు విద్యార్థి చరన్ ను అభినందించారు.

## కేబుల్ వైర్ దొంగ అరెస్ట్

**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డి పల్లె గ్రామానికి చెందిన ఆదినారాయణ రెడ్డి ఇంటి ఆవరణంలో ఉన్న సుమారు 100 మీటర్ల కేబుల్ వైర్లు అపహరించి తీసుకెళ్తున్న మహిళను గ్రామస్తులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. పులివెందుల పట్టణంలోని ఇస్లాంపురం కు చెందిన ఆదిలక్ష్మి అనే మహిళ మంగళవారం నల్లపురెడ్డి పల్లె గ్రామానికి వెళ్లి సుంకులమ్మపేటలోని ఆదినారాయణ రెడ్డి ఇంటి ఆవరణలో ఉన్న సుమారు 30 వేల రూపాయలు విలువగల 100 మీటర్ల కేబుల్ వైర్ ను అప్పగించుకొని గ్రామంలో బస్టాండ్ వద్దకు తీసుకు వచ్చింది. అక్కడ స్థానికులు కేబుల్ వైరు ఎక్కడి నుంచి తెచ్చావమ్మా అని అడగగా పారిపోతూ ఉండడంతో గ్రామస్తులు ఆ మహిళను పట్టుకొని పోలీసులకు అప్పగించారు. నల్లపురెడ్డి పల్లె గ్రామంలోని ఇప్పటివరకు సుమారు 20 మంది రైతుల తోటలోని కేబుల్ వైర్లను అపహరించి తీసుకెళ్లడం జరిగింది. కేబుల్ వైర్లు దొంగలించిన ఆ మహిళ వెనక ఎవరెవరు ఉన్నారన్న కోణంలో పోలీసులు విచారిస్తున్నారు.

## కిసాన్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**కలికిరి మేజర్ న్యూస్:** తిరుపతిలో జరిగే కిసాన్ మేళాలో రైతులందరూ పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కె.వి.కె కోఆర్డినేటర్ డాక్టర్ మంజుల పిలుపునిచ్చారు. 2025-26 సంవత్సరానికి గాను సదరన్ జోన్ కి సంబంధించి ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ నెల 12వ తేదీన తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నందు కిసాన్ మేళా నిర్వహిస్తోందని, అన్నమయ్య జిల్లా రైతులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆమె తెలిపారు. ఈ ఉత్సవంలో వ్యవసాయ మరియు అనుబంధ రంగాలకు సంబంధించి నూతన వంగడాలు, యాంత్రీకరణ మరియు సాంకేతికత గురించి ప్రదర్శన శాలలు, చర్చలు ఉంటాయని ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవలసినదిగా ఆమె తెలిపారు.



## ఉల్లిపాయల వ్యాపారం ముసుగులో గంజాయి స్మగ్లింగ్

**(మొదటి పేజీ తరువాయి)**ఆటోలో గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న చంద్రాకాలనీకి చెందిన ఆటో డ్రైవర్ ఆవుల నాగరాజ (23),ఆవుల సుగుణ (29) ను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు.వీరిపై ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు.ఈ ముఠాలో ఉన్న మరో నలుగురు పరారీలో ఉన్నారని,వారిని కూడా త్వరలోనే అరెస్ట్ చేస్తామని ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మదనపల్లె పరిసర ప్రాంతాల్లో యువతను మత్తుకు బానిసలుగా చేస్తున్న ముఠాలపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు.గంజాయి రవాణా చేసినా,విక్రయించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని,ప్రజలు కూడా ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించి జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడంలో సహకరించాలని కోరారు.భారీ గంజాయిని పట్టుకున్న మదనపల్లె తాలూకా పోలీస్ అధికారులను,సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## మట్టితో మైత్రి

**(మొదటి పేజీ తరువాయి)** అధిక వినియోగం వల్ల నేల ఆరోగ్యం నెమ్మదిగా క్షీణిస్తోందని గమనించిన శ్రీనివాసులు “మట్టిని నమ్మితే అదే మనల్ని నిలబెడుతుంది”అనే దృఢ నమ్మకంతో 100 శాతం ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేశారు. ప్రారంభ దశలో ఎన్నో సందేహాలు, విమర్శలు ఎదురైనా, ఆయన వెనకడుగు వేయలేదు.ప్రకృతి మార్గంలో తొలి అడుగులుప్రకృతి వ్యవసాయ శిక్షణలు, అనుభవజ్ఞుల మార్గదర్శకత్వంతో జీవామృతం, ఘన జీవామృతం, నీమాస్త్రం వంటి దేశీ కషాయాలను స్వయంగా తయారు చేసుకుంటూ సాగును ప్రారంభించారు. కొద్ది కాలంలోనే నేలలో జీవం తిరిగి వచ్చింది. నీటి నిల్వ సామర్థ్యం,వానపాముల సంఖ్య పెరిగింది.శ్రీనివాసులు తన పొలాన్ని కేవలం ఒకే పంటకే పరిమితం చేయకుండా,వైవిధ్య పంటలు,అంతర పంటలు సాగు చేస్తూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకున్నారు.ఏ-గ్రేడ్ మోడల్ మరియు ఏటీఎం (ఎనీ టైం మనీ) మోడల్ ద్వారా సంవత్సరమంతా ఏదో ఒక రూపంలో ఆదాయం వచ్చేలా వ్యవసాయాన్ని తీర్చిదిద్దారు.పసుపు, ధాన్యాలు, పప్పుధాన్యాలు, కూరగాయలు, ఆకుకూరలు ఇలా వివిధ రకాల పంటలను సాగు చేస్తున్నారు. ఇవి కుటుంబ ఆర్థిక స్థిరత్వానికి బలమైన పునాదిగా మారాయి.ఖర్చు తగ్గింపు, లాభం పెంపు రసాయనాలపై ఆధారపడటం పూర్తిగా మానేసిన తర్వాత సాగు ఖర్చులు గణనీయంగా తగ్గాయి. అదే సమయంలో పంట నాణ్యత పెరగడంతో మార్కెట్లో మంచి ధర లభిస్తోంది.తన ఉత్పత్తులను సమీపంలోని మార్కెట్ లో విక్రయిస్తారు,గత సంవత్సరం సెంటర్ ఫర్ సస్టైనబుల్ అగ్రికల్చర్ వారు ఆయన పసుపును పరీక్షించి, రసాయన పద్ధతిలో పండించిన పసుపుతో పోలిస్తే కిలోకు రూ.5 ఎక్కువ ధరకు కొనుగోలు చేశారు.ప్రకృతి వ్యవసాయం కేవలం ఆదాయం మాత్రమే కాదు, ఆరోగ్యం, మనశ్శాంతి కూడా ఇస్తుంది అని ఆయన అనుభవం చెబుతోంది.

### ఆదర్శ రైతుగా గుర్తింపు,,,

ఈ రోజు గన్నం శ్రీనివాసులు కేవలం ఒక రైతు మాత్రమే కాదుప్రకృతి వ్యవసాయానికి ఒక మోడల్ మేకర్.అనేక మంది రైతులు ఆయన పొలాన్ని సందర్శించి ప్రేరణ పొందుతున్నారు. తన అనుభవాలను ఇతర రైతులతో పంచుకుంటూ, గ్రామ స్థాయిలో ప్రకృతి వ్యవసాయ విస్తరణకు కీలక పాత్ర పోషిస్తున్నారు.రైతులకు సందేశం“రైతు తన నేలను ప్రేమిస్తే, నేల కూడా రైతును వదలదు.ప్రకృతి వ్యవసాయం అంటే వెనక్కి వెళ్లడం కాదు భవిష్యత్తును సురక్షితంగా నిర్మించడమే.ఈ సందేశంతో గన్నం శ్రీనివాసులు నేటి తరానికి మాత్రమే కాదు రాబోయే తరాలకు కూడా విషం లేని ఆహారం, సుస్థిర వ్యవసాయం దిశగా మార్గదర్శకంగా నిలుస్తున్నారు. నమూనా పెట్టుబడి ఆదాయం నికర ఆదాయం బి :సి నిష్పత్తి ఇదే మంత్రం,విజయం.పసుపు-ఏ గ్రేడ్ మోడల్ 30,000 1,00,000 70,000 1:3 ఏటీయం మోడల్ 12,000 45000 33,000 1:3.7

## ఐదుగురు అంతర్రాష్ట్ర మోసగాళ్లను అరెస్టు చేసిన ప్రొద్దుటూరు పోలీసులు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రొద్దుటూరు టూ టౌన్ పోలీసులు రూ.33 లక్షల మోసం మరియు ప్రాణహానితో బెదిరించి డబ్బులు లాక్కున్న కేసులో పాల్గొన్న అంతర్రాష్ట్ర ముఠాకు చెందిన ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. ఈ ముఠా డబ్బు రెట్టింపు పేరుతో ప్రజలను మోసం చేస్తూ, ఆయుధాలతో బెదిరించి నగదు లాక్కునే విధంగా నేరాలు చేస్తోంది. ఈ కేసులో పోలీసులు రూ.8,50,000 నగదు, ఒక బ్రీఫ్‌కేస్ మరియు నేరానికి ఉపయోగించిన ఒక కత్తిని స్వాధీనం చేసుకున్నారు. పులివెందుల మండలం పెద్ద రంగాపురం గ్రామానికి చెందిన కొమ్మడ్డి గంగులయ్య, కర్ణాటక రాష్ట్రం, బెంగళూరు నగరం, హుసనమరణహళ్లి కి చెందిన పఠాన్ సత్తార్ అలియాస్ బాషా, అలియాస్ వినోద్, శ్రీకాకుళం జిల్లా, రాజాం గ్రామం & మండలం పుచ్చల్ వీధికి చెందిన అంకం నాగేశ్ అలియాస్ గుప్త, సూర్యాపేట జిల్లా, మెల్లచెరువు మండలం, వెంకట్రాం పురం గ్రామానికి చెందిన మర్రెడ్డి గోపాల్ రెడ్డి, నెల్లూరు జిల్లా, అల్లూర్లీరు గ్రామం & మండలానికి చెందిన తిరుపతి పెంచలయ్య అలియాస్ పెంచల నరసింహ లు 2025లో అదిమూలం గంగ ప్రసాద్ ను, రూ.33 లక్షలు నగదు ఇస్తే రూ.50 లక్షలు బ్యాంక్ ఖాతాలో జమ చేస్తామని నమ్మించి మోసం చేశారు. ఫిర్యాదుదారు గోకుల్ నగర్ క్రాస్ వద్ద నిందితులు ఏ1 నుండి ఏ6 ను కలిసిన సమయంలో, నిందితుడు ఏ3, ఇతర ముఠా సభ్యులతో కలిసి కత్తితో బెదిరించి నగదు ఉన్న బ్యాగ్‌ను బలవంతంగా లాక్కొని అక్కడి నుండి పరారయ్యారని, ఆ తరువాత నిందితులు చాలాకాలం వరకు పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్నారని వివరించారు. కాగా నిందితుల కదలికలపై వచ్చిన విశ్వసనీయ సమాచారాన్ని ఆధారంగా చేసుకుని, ఏ ఎస్పీ విభు కృష్ణ, ప్రొద్దుటూరు టూ టౌన్ సిఐ పి. వంశీనాథ్ వారి పర్యవేక్షణలో ఎస్సై ఆర్. రాఘవేంద్ర రెడ్డి నేతృత్వంలో ఏర్పడిన బృందం, మంగళవారం దానంబట్టిలు క్రాస్ రోడ్ సమీపంలో నిందితులను అరెస్టు చేసినట్లు ఏఎస్పీ తెలిపారు. నిందితుల వద్ద నుండి మొత్తం రూ.8,50,000 నగదు, ఒక కత్తిని పోలీసులు స్వాధీనం చేసుకున్నామన్నారు. విచారణలో, ఈ ముఠా “రైస్ పుల్లింగ్”, “పవర్ కాయిన్స్” వంటి మోసపూరిత విధానాల ద్వారా కూడా అమాయక ప్రజలను మోసం చేస్తున్నట్లు వెల్లడైందని తెలిపారు. నిందితులపై భారతీయ న్యాయ సంహిత లోని సెక్షన్లు 318(4) (మోసం), 308(5) (ప్రాణహానితో బెదిరించి డబ్బులు లాక్కోవడం), మరియు 3(5) కింద కేసు నమోదు చేసి, వారిని అదనపు జ్యుడీషియల్ మజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్, ప్రొద్దుటూరు వారి ఎదుట హాజరు పరచడం జరుగుతుందని వివరించారు. డబ్బు రెట్టింపు వంటి మోసపూరిత పథకాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే పోలీసులకు తెలియజేయాలని పోలీసులు కోరారు. ఈ కేసులో నిందితుల అరెస్టులో అసాధారణ నిబద్ధత మరియు వృత్తిపరమైన నైపుణ్యం కనబరిచిన అధికారులు మరియు సిబ్బందిని అభినందిస్తూ, తగిన రివార్డ్ లు అందజేస్తామని తెలిపారు.

## మానవ జీవితంలో భాగమైన ఇంటర్నెట్

**(మొదటి పేజీ తరువాయి)**‘డిజిటల్ సెక్స్ క్రైమ్ విక్టిమ్ సపోర్ట్ సెంటర్’ ఫోటోల తొలగింపు గురించి ఫిర్యాదు రాకముందే గుర్తించి ముందస్తు తొలగింపు దిశగా పరిశోధన చేస్తోంది. భారత ప్రభుత్వం కూడా ‘నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్’ ఏర్పాటు చేసింది. ‘డిజిటల్ వ్యక్తిగత డేటా పరిరక్షణ నియమాల’ రూపకల్పన సాంకేతి కతతో సమాన వేగంతో జరగకపోతే సమాజం నష్టపోతుంది. సురక్షిత ఇంట ర్నెట్ దినోత్సవం స్ఫూర్తితో బాలలు, మహిళల గౌరవానికి, భద్రతకు పెద్దపీట వేయడం ద్వారా మాత్రమే భారతదేశం మరింత న్యాయమైన, వికసిత భవిష్యత్తు వైపు పురోగమిస్తుంది.

**SUR NAME CHANGE**

I, PABBATI NAGAMANI (OLD NAME) W/O P.NAGARAJA,D/O M.A SATHYANARAYANA SETTY R/O 6-301,YERRAGANGAD-HARAM STREET,MADANA-PALLE,ANNAMAYYA (D.T),ANDHRA PRADESH.I CHANGED MY NAME TO M S NAGAMANI.HENCE FORTH,I WILL BE KNOWN AS M S NAGAMANI.

## గొర్రెల పెంపక రంగంలో రైతుల అభివృద్ధిపై శిక్షణా కార్యక్రమం



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** మండలంలోని గోపవరం పంచాయతీలో వున్న శ్రీ వెంకటేశ్వర పశు వైద్య కళాశాల, పశుగణ ఉత్పత్తి యాజమాన్య విభాగం ఆధ్వర్యంలో, జాతీయ మాంస పరిశోధన సంస్థ హైదరాబాద్ సహకారంతో 10, 11, 12 ఫిబ్రవరి 2026 తేదీలలో గొర్రెల పెంపక రంగంలో నికర ఆదాయం ద్వారా రైతుల అభివృద్ధిపై రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో 25 మంది ఎస్సీ రైతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ గొర్రెల ఉత్పత్తుల విలువ వృద్ధి సాంకేతికాలపై సమగ్ర అవగాహన కలిపిస్తారని, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గొర్రెల మాంసం, పాలు, ఉన్ని తదితర ఉత్పత్తులను విలువ వృద్ధి ద్వారా మార్కెటింగ్ చేసి అధిక లాభాలు పొందే విధానాలను వివరించారు. ప్రొఫెసర్ ఌ హెడ్ న్యూట్రిషన్ విభాగం డాక్టర్ రమణారెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, గొర్రెలలో శరీర బరువు పెరుగుదల మెరుగుపరచడానికి సరైన పోషకాహారం, శాస్త్రీయ పెంపకం, వ్యాధి నివారణ చర్యలు మరియు నిర్వహణ పద్ధతులపై వివరించారు. శిక్షణ కార్యక్రమం సమన్వయకర్త డాక్టర్ డి. ఇందిర మాట్లాడుతూ, గొర్రెల నుండి లభించే వివిధ ఉత్పత్తులు, వాటి విలువ వృద్ధి విధానాలు మరియు వాటి ద్వారా రైతులు ఆర్థికంగా ఎలా లాభపడగలరో స్పష్టంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చరిత, డాక్టర్ జాన్ సుధాకర్, డాక్టర్ గాయత్రి, డాక్టర్ వంశీ, డాక్టర్ దిలీప్ గుప్తా, డాక్టర్ వివేక్, డాక్టర్ విజయ్ కుమార్ మరియు డాక్టర్ శోభ పాల్గొని తమ సూచనలు, సలహాలు అందించారు. ఈ శిక్షణ కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని, గొర్రెల పెంపకంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసరించడం ద్వారా ఆదాయం పెంచుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు.

## విద్యా, ఉద్యోగ అవకాశాలపై అవగాహన

**- ఉన్నత విద్య, పోటి పరిక్షల విభాగం అధికారి డా.కోనప్ప**



**వేంపల్లె మేజర్ న్యూస్:** ఆర్జియూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో విద్యా, ఉద్యోగ అవకాశాలపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు ఉన్నత విద్య, పోటి పరిక్షల విభాగం అధికారి డా.కోనప్ప అన్నారు. మంగళవారం ట్రిపుల్ ఐటీలో దక్షిణ కొరియాలో ఉన్న కెరీర్ అవకాశాలు అనే అంశంపై అంతర్జాతీయ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. దక్షిణ కొరియా దేశంలోని జింజు లో ఉన్న గ్యాంగ్సాంగ్ జాతీయ విశ్వ విద్యాలయానికి చెందిన మెటలర్జికల్, మెటీరియల్స్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా.ఎన్.సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇంజనీరింగ్ విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు అవసరమైన అర్హత, స్కాలర్షిప్ అవకాశం, రీసెర్చ్ ఫెలోషిప్స్, ఇంటర్న్షిప్ ప్రాముఖ్యతపై వివరించారు. విద్యార్థుల్లో గ్లోబల్ కెరీర్ లక్ష్యాలపై అవగాహన పెంచడమే కాకుండా భవిష్యత్ లో విదేశీ విద్యా, ఉద్యోగ అవకాశాల వైపు ముందడుగు వేయడానికి ప్రోత్సాహకం ఉంటుందని డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ డా.రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లెం కొండ దేవస్థానం పరిశీలించిన ఎంపీడీవో





**గోపవరం, మేజర్ న్యూస్:** శివరాత్రి పండుగ సందర్భంగా మల్లెం కొండ దేవస్థానానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. సురేష్ బాబు అధికారులను ఆదేశించారు. గోపవరం మండల పరిధిలోని మల్లెంకొండ దేవస్థానాన్ని ఆయన మంగళవారం సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం దేవస్థాన పరిసరాల్లో శానిటేషన్, త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. భక్తుల రాకపోకలకు ఆటంకం కలగకుండా రోడ్డుపక్కల ఉన్న కంపచెట్లను తొలగించి రోడ్డు చదును చేయాలని ఆదేశించారు. అదేవిధంగా దేవస్థానం వద్ద ఏర్పాటు చేసే అంగళ్ల యజమానులకు ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిషేధమని ముందుగానే తెలియజేయాలని తెలిపారు. శివరాత్రి సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలకు విధులు కేటాయించిన అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా విధుల్లో హాజరుకావాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంఎస్జిఓ పి. శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి బి. మాధవ రెడ్డి, మండల రిసోర్స్ కో-ఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్సీ శ్రీ బీటెక్ రవి జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు





**పులివెందుల మేజర్ న్యూస్:** ఇందులో భాగంగా కడప జిల్లా తెలుగు యువత కార్యదర్శి అక్కులగారి విజయ కుమార్ రెడ్డి గారి స్వగృహం నందు ఏర్పాటు చేసిన భారీ ఎత్తున రక్తదాన శిబిరం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అక్కులగారి విజయ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరానికి బీటెక్ రవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ రక్తదాన శిబిరంలో మొట్టమొదటిసారిగా పులివెందుల ఇంచార్జ్ బీటెక్ రవి పై అభిమానంతో దుంప వెంకటేశ్వర రెడ్డి రక్తం దానం చేశారు. బీటెక్ రవి కోసం ప్రతిరోజు రక్తదానం చేసేందుకైనా సిద్ధమని చెప్పారు. ఈ సందర్భంగ తన పుట్టినరోజున బీటెక్ రవి రక్తదాతలను స్వయంగా కలిసి, సామాజిక దృక్పథంతో ముందుకు వచ్చిన యువతను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే అక్కుల గారి విజయ్ ఆధ్వర్యంలో భారీ కేకును బీటెక్ రవితో కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ జన్మదినం సందర్భంగా ఆడంబరాలకు దూరంగా, తోటివారి ప్రాణాలను కాపాడే రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. అక్కులగారి విజయ కుమార్ రెడ్డి కూటమి నాయకులు, కార్యకర్తలు తలపెట్టిన ఈ కార్యక్రమం ఎందరికో ఆదర్శంగా నిలుస్తుంది. ప్రజా సేవలో భాగస్వామ్యం కావడమే నాకు లభించే గొప్ప పుట్టినరోజు కానుక అని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం జెండాను రెపరెపలాడియాలని, మనం ఈ నియోజకవర్గంలో జయం సాధించితే ఆనాడే నాకు నిజమైన పుట్టినరోజు వేడుకని చెప్పుకొచ్చారు. మీరంతా కష్టపడి పనిచేసి మన విజయం ఆనాడు జన్మదిన వేడుకల్లో సంతోషంగా పాల్గొంటానన్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో యువత పాల్గొని రక్తదానం చేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు బీటెక్ రవి గారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## 30యేళ్ల సిమెంట్ రోడ్డు సమస్యకు పరిష్కారము చూపిన రితీష్ రెడ్డి

**-రీతీష్ రెడ్డి ఆదేశాలతో నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణం..**

**-రితిష్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు చెప్పిన రెడ్డయ్య మఠంవీధి వాసులు..**



**బద్వేల్ మేజర్ న్యూస్:** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని 33 వ వార్డురెడ్డయ్య మఠం వీధిలో గత 30 సంవత్సరాల నుండి సిమెంటు రోడ్డు లేక ఆ రోడ్డున ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందులకు గురి అవుతూ ఉండేవారు. ప్రభుత్వాలు మారిన మా తలరాతలు ఇంతేనా అంటూ ఎన్నో ఏళ్లగా మదనపడుతూ సిమెంట్ రోడ్డు లేక వార్డ్ ప్రజలు ఇబ్బంది పడుతు కాలం వెళ్లి బుచ్చారు. గత వైసిపి ప్రభుత్వంలో కోట్లాది రూపాయలు వేచించి మున్సిపాలిటీ పరిధిలో సిమెంటు రోడ్డు నిర్మాణాలు చేపట్టినప్పటికీ రాజకీయ కచ్చతో మున్సిపాలిటీ పరిధిలో 33వార్డును తెలుగుదేశం పార్టీకి పోటీ చేసిన అభ్యర్థి మిత్తికాయల సునీత గెలుపొందాడముతో బద్వేల్ మున్సిపాలిటీలో కోట్లాది రూపాయలు రోడ్లు వేసినప్పటికీ 33 వ వార్డులో రోడ్లు వేసేందుకు అప్పటి అధికార పార్టీ వారు నిరాకరిస్తూ వస్తూ ఉండేవారు. గత పాలకమండలికౌన్సిల్ సమావేశాలలో 33 వ వార్డులోని రెడ్డయ్య మఠం మీదికి సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని పలుమార్లు అభ్యర్థించిన కౌన్సిలర్ అభ్యర్థనను బుట్ట దాఖలు చేసేవారు. ప్రస్తుతం కూతమి ప్రభుత్వం ఏర్పాటు అవ్వడంతో రెడ్డయ్య మఠం వీధి 30 సంవత్సరాలు గా సరైన రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నామని బద్వేల్ టిడిపి సమన్వయకర్త రితీష్ రెడ్డికిమాజీ ఎమ్మెల్యే విజయమ్మ విన్నవించగా ఆయన వెంటనే స్పందించి మున్సిపల్ అధికారులతో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తక్షణమే 33 వ వార్డులోని రెడ్డయ్య మఠం వీధి వాసులకు సిమెంటు రోడ్డు నిర్మాణాలు చేపట్టాలని తెలుపగా రితీష్ రెడ్డి సూచనల మేరకు సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టడంతో 30 సంవత్సరాల కల నెరవేరిందని కాలనీవాసులు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మరియు బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రితీష్ కుమార్ రెడ్డి కి బద్వేల్ మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షుడు వెంగల్ రెడ్డి. మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి మిత్తికాయల రమణ యాదవ్. 33 వార్డు కౌన్సిలర్ మిత్తికాయల సునీత యాదవ్ కి రెడ్డయ్య మఠశీ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేశారు.

## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

**- ప్రాథమిక ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ సురేష్ బాబు , డాక్టర్ హేమలత**



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** గర్భిణీ స్త్రీలు ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ హేమలత లు పేర్కొన్నారు. మంగళవారం దువ్వూరు ప్రాదమిక అరోగ్య కేంద్రం నందు ప్రధాన మంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమం" దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సురేష్ బాబు,డాక్టర్ హేమలత ల ఆధ్వర్యంలోనిర్వహించడమైనది .ఈ కార్యక్రమం లో దువ్వూరు మండలం పరిధిలో ని అన్ని సచివాలయం పరిధిలోని గ్రామాల నుండి 23మంది గర్భిణీ స్త్రీలు పాల్గొన్నరు, ఈ కార్యక్రమంలో 15 మంది హైరిస్క్ గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేయడమైనది, మరియు అందరికి ఆరోగ్య పరీక్షలు, సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది, మరియు వారిని ఎత్తు, బరువు, హెచ్ బి గ్రూపింగ్, రక్త పరీక్ష లు, యూరిన్, ఆల్బుమిన్, షుగర్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో రక్త హీనత ఉన్న గర్భిణీ స్త్రీలకు అంగన్వాడీ కేంద్రా లలో ఇచ్చే పోషకాలు కల్గిన చిక్కీలు, ప్రొటీన్స్ విటమిన్స్ కల్గిన కోడిగ్రుడ్లు పాలు ఖనిజలవ ణా లు, క్యాల్షియమ్ కల్గిన రాగి పిండి తో చేసిన రాగి జావ మొదలైనపోషకాలు కల్గిన ఆహారం తీసుకో వాలని డాక్టర్ లు గర్భిణీ స్త్రీలకు తెలిపారు. ఆకు కూరలు ప్రతి రోజు తీసుకొనే ఆహారంలో ఉండాలని తెలిపారు. ప్రమాద కర గర్భిణీ స్త్రీలు డాక్టర్స్ పర్యవేక్షణలో ఉండాలని వివరించారు. ప్రతి గర్భిణీ స్త్రీ ప్రభుత్వఆసుపత్రి కి వచ్చికాన్పులు చేయించు కోవాలని అన్నారు. ప్రభుత్వం వారు అందించే ప్రోత్సహ కాలు జనని సురక్ష, ప్రధాన మంత్రి మాతృ త్వ వందనయోజన, జనని శిశు సురక్ష యోజన పథ కాల ద్వారా ప్రతి గర్భిణీ స్త్రీ లబ్ది పొందాలని డాక్టర్ గారు కోరారు..ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయకుమారి, ఆరోగ్య విస్తరణ అధికారి రాజగోపాల్, శాంతకుమారి,ల్యాబ్ టెక్నీషియన్ బయన్న , సిహేచ్ ఓస్, ఏ ఎన్ మ్స్, ఆశా కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# విశ్వంలో ఘనంగా ప్రారంభమైన ఏఐ అండ్ రోబోటిక్స్ వర్క్‌షాప్



## ఉత్సాహంగా పాల్గొన్న ఇంజనీరింగ్ విద్యార్థులు

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపంలోనివిశ్వంఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్‌ఇంజినీరింగ్(ఈసీఈ) విభాగం ఆధ్వర్యంలో మూడవ సంవత్సరం ఈసీఈ విద్యార్థుల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ రోబోటిక్స్ అంశంపై ఫిబ్రవరి 10 నుండి 14వ తేదీ వరకు ఒక వార పాటు శాఖాస్థాయి వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వహించారు.ఈ వర్క్‌షాప్ యొక్క ప్రధానఉద్దేశ్యంఆధునిక ఇంజినీరింగ్ అనువర్తనాల్లో గణనీయమైనమార్పులుతీసుకువస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు రోబోటిక్స్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై విద్యార్థులకు సిద్ధాంతపరమైనఅవగాహనతోపాటుప్రాయోగిక అనుభవాన్ని అందించడం.ఈ వర్క్‌షాప్ చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఎస్.గౌస్ బాషా,డీన్ - ఎన్.బి.ఏ డాక్టర్ బి.డి.వెంకటరమణా రెడ్డి,డీన్ - ఐక్యూఏసి డాక్టర్ శ్రీనివాసుల రెడ్డి మరియు ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ బి.సురేష్ బాబు మార్గదర్శకత్వం ప్రోత్సాహంతో నిర్వహించబడింది.వారి నిరంతర సహకారం,ప్రేరణ మరియు పరిశ్రమ ఆధారిత విద్యపై ఉన్నదృష్టిఈ కార్యక్రమం విజయ వంతానికి ప్రధాన కారణమైంది.ఈ వర్క్‌షాప్‌కు పరిశ్రమకు చెందిన ప్రముఖ నిపుణులు వనరుల వ్యక్తులుగా పాల్గొన్నారు.రిశాప్ సాఫ్ట్‌వేర్ సొల్యూ షన్స్ ప్రైవేట్ లిమిటెడ్,హైదరాబాద్ సంస్థకు వ్యవస్థాపకుడు మరియు సీఈఓ అయిన ఎం.దేవ నాగేంద్ర రియల్ టైమ్ ఏఐ అనువర్తనాలు మరియు ప్రస్తుత పరిశ్రమ ధోరణులపై లోతైన అవగాహన కలిగించే ఉపన్యాసాలు అందించారు.ఆయనకు టీమ్ లీడ్ బుర్రి ప్రసాద్ ట్రైనర్ జి.గీత సహకరించి,రోబోటిక్స్ మరియు ఇంటెలిజెంట్ సిస్టమ్స్‌పై హ్యాండ్స్-ఆన్ సెషన్లు మరియు ప్రాయోగిక ప్రదర్శనల ద్వారా పాల్గొన్న విద్యా ర్థులను మార్గనిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు అత్యంత ఉత్సాహంతో పాల్గొని,పరస్పర చర్చలు,ప్రత్యక్ష ప్రదర్శనలు మరియు సాంకేతిక అంశాలపై చర్చల్లో చురుకుగా పాల్గొన్నారు.ఈ వర్క్‌షాప్ విద్యా సిద్ధాంతం మరియు పరిశ్రమ అవసరాల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించి, విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను కెరీర్ సిద్ధతను మెరుగుపరిచింది.ఈ వర్క్‌షాప్‌ను ఈసీఈ విభాగానికి చెందిన టి.జయసింహ మరియు బి.కీర్తి సమర్థవంతంగా సమన్వయం చేసి,కార్యక్రమం సజావుగా మరియు విజయవంతంగా జరిగేలా విశేషంగా కృషి చేశారు.

# మిట్స్ యూనివర్శిటీకి జాతీయస్థాయిలో 11వ ర్యాంక్

## ఛాన్సులర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి హర్షం



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ (మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్)కు జాతీయ స్థాయిలో 11వ స్థానంలో టాపర్‌గా ప్రతిభ కనపరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ వారు మరియు ఎన్.పీ.టి. ఈ.ఎల్‌వారు సంయుక్తంగా నిర్వహించిన ఆన్లైనులో జులై - డిసెంబర్ 2025 సెషన్లో నిర్వహించిన పరీక్షలలో కళాశాల విద్యార్థులు మరియు అధ్యాపకులు మొత్తం 9224 సర్టిఫికెట్ కోర్సులకు హాజరు కాగా అందులో 7155 ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయిలో ఎన్.పీ.టీ.ఈ.ఎల్ సర్టిఫికెట్ ను పొందడమే కాక,142 మందికి గోల్డ్ రేటింగ్,సిల్వర్ 1419,ఎల్తేట్ 3623 మరియు టాపర్లుగా 312కి లభించిందని అంతే కాకుండా కళాశాలకు ఎఎఎ రేటింగ్ తోపాటు టాప్ 20లో మిట్స్ కళాశాల 11వ ర్యాంకుగా గుర్తింపును అందించినట్లు ఆయన అన్నారు.చెన్నైలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ (ఐఐటీ మద్రాస్)లో జరిగిన అవార్డుల కార్యక్రమంలోఅసోసియెట్‌ప్రొఫెసర్‌డాక్టర్ ఆర్. పృథ్వీరాజన్‌అవార్డుఅందుకున్నట్లు ఆయన అన్నారు. కళాశాలకు ఎన్.పీ.టీ.ఈ.ఎల్ వారు అందించిన ఈగుర్తింపుకు కృషి చేసిన విద్యార్థులు అధ్యాపకులు మిట్స్ యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి,ప్రో ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్ మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ఉపకులపతిడాక్టర్ సి.యువరాజ్ విద్యార్థులకు అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# విజయవాడలో అమరావతి క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్ ఫైనల్

## ఉత్సాహభరితంగా పాల్గొన్న ఆదిత్య ఇంజనీరింగ్ విద్యార్థులు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** విజయవాడలోని ధనేకుల ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీలో ఈ నెల 6,7 తేదీలలో అమరావతిక్వాంటమ్‌వ్యాలీహ్యాకథాన్ (ఎక్యూవీ హెచ్) 2025 గ్రాండ్ ఫైనల్ ఘనంగా జరిగింది. ఇందులో పుంగనూరు రోడ్డులోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (యూజీసీ ఆటోనమస్) మదనపల్లెకు చెందిన మూడవ సంవత్సరం బి.టెక్ విద్యార్థులు ఉత్సాహభరితంగా పాల్గొన్నారు.విద్యార్థులు తమ ప్రాజెక్టులను సమర్థవంతంగా ప్రదర్శిస్తూ ఉత్తమ ప్రెజెంటేషన్స్ ఇవ్వడంతోపాటు సాంకేతిక నైపుణ్యాలను చక్కగా ప్రతిబింబించారు.వారి ప్రతిభ, చురుకైన మరియు నవీన ఆలోచనలకు న్యాయనిపుణుల నుండి మంచి ప్రశంసలు అందుకు న్నారు. వారి విజయాన్ని అభినందిస్తూ కళాశాల యాజమాన్యం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగాకళాశాలడైరెక్టర్‌డాక్టర్ ఆర్.రామలింగారెడ్డి మాట్లాడుతూ ఈ విద్యార్థులే కాకుండా మూడవ సంవత్సరం బి.టెక్ విద్యార్థు లందరూ క్వాంటమ్‌టెక్నాలజీపైఅవగాహన పెంపొందించుకుని ,క్వాంటమ్ అల్గారిథమ్స్ పై పట్టు సాధించాలని సూచించారు.అదేవిధంగా ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో కళాశాలయాజమాన్యంసభ్యులు ఆర్.రామ మోహన్ రెడ్డి,ఎం.నాగమల్లా రెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాయుడు,ఎక్యూవీహెచ్ ఎస్.పి.ఓ.సిడాక్టర్ పి. గంగాధరరెడ్డి,మెంటర్‌డాక్టర్ కె.శ్రీలలిత, ఎస్. జాహ్నవి,ఇతరఅధ్యాపకులువిద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సేవే బిటెక్ రవి లక్ష్యం

■ జడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి ■ రక్తదాన శిబిరం, భారీ కేక్ కటింగ్ ■ ఘనంగా బిటెక్ రవి జన్మదిన వేడుకలు




**వేంపల్లె మేజర్ న్యూస్:** నిత్యం ప్రజా సమస్యలపై దృష్టి సారించి వీటి పరిష్కారం చేస్తూ.. ప్రజా సేవే లక్ష్యంగా టిడిపి ఇంఛార్జీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) కృషి చేస్తున్నట్లు పులివెందుల జడ్పీటీసీ సభ్యురాలు మారెడ్డి లతారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం రక్తదానం చేసిన టిడిపి నాయకులు, కార్యకర్తలకు పత్రాలు అందజేశారు. అలాగే స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో భారీ కేక్ కట్ చేసి వేడుకలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ బిటెక్ రవి నాయకత్వంలో ఆయన అభిమానులు, టిడిపినాయకులు,కార్యకర్తలుపలుసేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషదగ విషయమన్నారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి బిటెక్ రవి ఎనలేని కృషి చేస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి,ఉపాధ్యక్షుడువీరభద్ర,పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, సీనియర్ నేత దేవర్ల చంద్రశేఖర్‌రెడ్డి(దిల్మాంగే)నాయకులు బాలకృష్ణారెడ్డి, పాపిరెడ్డి, మోహన్ రెడ్డి, మహమ్మద్, ఫయాజ్, డక్కారమేష్, మడక శ్రీను, మల్లికార్జున, జబిబుల్లా, బిజెపి రాష్ట్ర నాయకురాలు పి.సుష్మా పాల్గొన్నారు.

# అనాథవృద్ధులకు అల్పాహారం

- ఘనంగా బిటెక్ రవి జన్మదిన వేడుకలు



**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక అమ్మ అనాధ వృద్ధాశ్రమంలో అల్పాహారంఏర్పాటుచేశారు.మంగళవారం టిడిపి ఇంఛార్జీ బిటెక్ రవి జన్మదిన వేడుకలను ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జయరామిరెడ్డి, యువనేత శివ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనాధ వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి వేడుకలు చేపట్టారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంతూరి వెంకటేష్, హరికుమార్ రెడ్డి, అశోక్, ఆకుల సురేష్, గంగాధర్, రామాంజనేయులు, చాకు, బాబు, గణేష్, ఆశ్రమ నిర్వాహకుడు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# కంటి అద్దాలు పంపిణీ



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** నందిమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నందిమండలం హైస్కూల్ నందు డాక్టర్ చెన్నారెడ్డి, హెడ్ మాస్టర్ ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలోఅప్తాలమిక్‌ఆఫీసర్ రవి కుమార్ ద్వారా దృష్టిలోపం ఉన్న 26మంది పిల్లలకు అద్దాలు పంపిణి చేయడంజరిగింది డాక్టర్ చెన్నారెడ్డి మాట్లాడుతూ విటమిన్- ఏ అధికముగా ఉన్న ఆకుకూరలు, పండ్లు, చేపలు, గుడ్డు ఎక్కవ తీసుకుంటే దృష్టిలోపంఅరికట్టవచ్చని పిల్లలు మొబైల్ ఎక్కువగా వాడరాదని విటమిన్ ద్రావణం 9 నెలల నుండి 5 సంవత్సరాల వరకు 9 డోసెస్ తీసుకుంటే పిల్లలకు దృష్టిలోపం నివారించవచ్చని తెలిపారు ఈ కార్యక్రమం లో సూపర్‌వైజర్‌రవీంద్రనాథ్,సిహెచ్‌ఓలుమహేశ్వరీ,శిరీష,హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య ఆశాలు సారిక, సుబ్బమ్మ, స్రవంతి పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

## రూరల్ ఏఈ రమేష్

**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల రూరల్ మండల పరిధిలోని 33 కెవి లైన్స్ మరమ్మత్తులలో బుధవారం భాగంగా విద్యుత్ సరఫరా లో అంతరాయము కలుగుతుందని పులివెందుల రూరల్ ఏఈ కే రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 1 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు 33 ఖ౦ఎ లైన్స్ మరమ్మతు కార్యక్రమం వున్నందున 33/11 ఖ౦ఎ నల్లపురెడ్డిపల్లి ,ఈ కొత్తపల్లి , సబ్ స్టేషన్ ల పరిధిలోని గ్రామాలకు మరియు వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు సప్లై లో అంతరాయం కలుగును, కావున దయచేసి ప్రజలు మరియు రైతులందరూ సహకరించవలసినదిగా ఆయన కోరారు.

# చిట్వేలి వీఆర్‌ఏల భవనానికి విరాళం

- రాజుకుంట నరసింహ - వీఆర్‌ఏ ఉద్యోగుల అభినందన వెల్లువ

**చిట్వేలి, మేజర్‌న్యూస్;** తిరుపతి జిల్లా చిట్వేలి మండలంలో చేపట్టిన వీఆర్‌ఏల భవన నిర్మాణానికి వీఆర్‌ఏలు అడిగిన వెంటనే స్పందించి 50 వేల రూపాయలు భవన నిర్మాణానికి సహకరించాలని. చిట్వేలి వీఆర్‌ఏల సంఘ సభ్యులు రాజు కుంట సర్పంచ్ గుత్తి నరసింహ కు కృతజ్ఞతలు తెలియజేశారు. మంగళవారం, స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట మాదాసు నరసింహ, మాజీ ఎంపీటీసీ ఉప్పలపాటి శివప్రసాద్ రాజు, కూటమి నాయకుల చేతులు మీదుగా వీఆర్‌ఏలకు 50 వేల రూపాయలు నగదును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్‌ఏలు అంటే మన గ్రామానికి సేవ చేసేవారు కనుక వారు భవన నిర్మాణం కోసం రాజు కుంట నరసింహ, ను అడిగారని తెలియచేశారు. వారు అడిగిన వెంటనే ఆయన స్పందించి మా ద్వారా వారికి అందజేశామని. వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పెద్దం గారి సాయి, మాదినేని రాజా, పంది కాళ్ల మని, వీఆర్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.



# తిరుమల లడ్డూపై కూటమి ప్రభుత్వం దిగజారుడు రాజకీయాలు

■ ప్రజలను మభ్యపెట్టడంలో సీఎం చంద్రబాబు దిట్ట ■ వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ విమర్శలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** భక్తుల మనో భావాలతో సిఎం చంద్రబాబు నాయుడు,కూటమి నేతలు ఆటలాడుతూ రాజకీయ లబ్ధి కోసం శ్రీవారి లడ్డు నుంచి శ్రీశైలం మల్లన్న లడ్డు వరకు దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారని మదనపల్లె వైయస్సార్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ మండిపడ్డారు. మంగళవారం వైయస్సార్ సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభు త్వం,సిఎం చంద్ర బాబునాయుడు తీరుపై విమర్శలు గుప్పించారు. ప్రపంచంలోని కోట్లాది మంది భక్తుల విశ్వాసం, నమ్మకాన్ని దెబ్బతీసే విధంగా పవిత్రమైన లడ్డు ప్రసాదంపై రోజుకో రీతిన ఆరోపణలు చేయడం సిఎం చంద్రబాబునాయుడి దిగజారుడు రాజ కీయానికి పరాకాష్ఠ అంటూ ధ్వజమెత్తారు. ప్రభుత్వ వైఫల్యాలు కప్పిపుచ్చుకునేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అందులో భాగంగా కల్తీ మద్యం,వివేకానందరెడ్డి హత్య,శ్రీవారి లడ్డూలో కల్తీ జరిగిందని దుష్ప్రచారాన్ని మొదలు పెట్టారని విమర్శించారు.తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతు కొవ్వు,పంది కొవ్వు కలిసిందని సీఎం చంద్రబాబు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన ఆరోపణలపై ఎంపీ వైవీ సుబ్బారెడ్డి,బీజేపీ నేత సుబ్రమణ్యం స్వామి సుప్రీంకోర్టును ఆశ్రయి ంచడంతో సిట్ ఏర్పాటైందని గుర్తు చేశారు.ఎన్‌డీఆర్‌ఏ, ఎన్‌డీడీబీ ల్యాబ్ రిపోర్ట్ ప్రకారం లడ్డూలో ఏ జంతువు కొవ్వు కలవలేదని సిట్ తేల్చినా ఇంకా సీఎం,డిప్యూటీ సీఎం దుష్ప్రచారాలు ఆపడం లేదని విమర్శిం చారు. చంద్రబాబుకు జగన్మోహన్ రెడ్డి ఫోబియా పట్టుకుందని,సిట్ నివేదికలో వాస్తవాలు బయటకు రావడంరుచించడంలేదని,తాము చెప్పిందే సుప్రీం కోర్టు, సిట్ నివేదికలో రావాలన్నట్లుగా ఆరోపణలు చేయడం వారి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు.కోట్లాది మంది హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా బాత్‌రూంలో కలిపే కెమికల్స్ శ్రీవారి లడ్డూలో కలిపారని చెప్ప డానికి నోరెలా వచ్చిందని ప్రశ్నించారు.ఇప్పటికైనా చేసిన తప్పును ఒప్పుకుని,శ్రీవెంకటేశ్వర స్వామికి క్షమాపణలుచెప్పిపాపపరిహారం చేసుకోవాలని సూ చించారు.లేదంటేఆస్వామివారిఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.ఈ సమా వేశంలో కౌన్సిలర్లు ప్రసాద్ బాబు, శ్రీనివాసులు, సుధాకర్ ,మయూరి రఘునాథరెడ్డి, కొత్తపల్లి మహేష్,మధు, సుబ్బు,మజ్జిగకేశవ యాదవ్, మిలిటరీ మల్లికార్జున రెడ్డి,చెన్నకేశవ,అనిల్ కుమార్ రెడ్డి,శ్రీకాంత్, చలపతి, చరణ్,అక్కుల్ రెడ్డి,నరసింహారెడ్డి,బాలాజీ నాయక్,శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 3.75 కోట్ల రూపాయలతో పొట్టిపాడు రోడ్డు పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని పొట్టిపాడు రోడ్డు పనులకు మంజూరైనా 3కోట్ల 75లక్షల రూపాయలతో పనులు ప్రారంభిం చేందుకు మంగళవారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే ప్రొద్దు టూరు లో అవసరమైన ప్రాంతాల్లో నూతన రహదారులు ఏర్పాటు చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ బచ్చల పుల్లయ్య, మాజీ యంపిపి నంద్యాల రాఘవరెడ్డి, కేసి కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ ఛైర్మన్ గురివిరెడ్డి, రాజుపాలెం మాజీ జడ్పిటిసి తోట మహేశ్వర రెడ్డి, యువ నాయకుడు బచ్చల వీరప్రతాప్, టిడిపి జిల్లా జనరల్ సెక్రెటరీ జబిబుల్లా, పట్టణఅధ్యక్షుడుచల్లారాజగోపాల్‌యాదవ్,నాగరాజు,బొల్లవరం వెంకటేశ్వం స్వామి దేవస్థాన ఛైర్మన్ సత్యనారాయణ రెడ్డి, యనమల రామసుబ్బారెడ్డి,టౌన్ బ్యాంక్ ఛైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి నాయకులు ఇవి సుధాకర్ రెడ్డి, ఘంటశాల వెంకటేశ్వర్లు, రమణ యాదవ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూరు భాషా సంఘం బలోపేతానికి కృషి చేయండి



**పులివెందుల మేజర్‌న్యూస్ :**రాష్ట్రవ్యాప్తంగా నూర్ భాషా సంఘం బలోపిత వానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని రాష్ట్ర ఇంటర్ బోర్డ్ కార్యదర్శి రంజిత్ భాషఅన్నారు. తాడేపల్లిలోని రాష్ట్ర ఇంటర్ బోర్డు కార్యాలయం నందు రంజిత్‌భాషను పులివెందుల వైఎస్ఆర్సిపి నూర్‌భాషాసంఘం రాష్ట్ర అధ్య క్షుడు రసూల్‌ఆధ్వర్యంలోకలిశారు.సందర్భంగా నూర్‌భాషా సంఘం బలోపే తంతో పాటు ఈనెల 23 నుంచి ప్రారంభం కానున్నాయి ఈ అనే అంశాలపై చర్చించారు కార్యక్రమంలో కాసింబి మస్తాన్ హుస్సేన్ పాల్గొన్నారు

# వైసీపీ కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని ఇటీవల గుండె సంబంధిత చికిత్స తీసుకొని విశ్రాంతి తీసుకుంటున్న వైయస్సార్సీపి సీనియర్ కార్యకర్త మల్లెల సుబ్రహ్మణ్యం యాదవ్‌ను మంగళవారం సాయంత్రంపట్టణంలోని నర్సరాంపేట లోని వారి స్వగృహంలో వైయ స్సార్సీపీ రాష్ట్ర అధికారప్రతినిధి,కోడూరునియోజకవర్గంఇంచార్జ్,మాజీ శాసనసభ్యులు కొరముట్లశ్రీనివాసులుపరామర్శించారు.కార్యక్రమంలోసీనియర్ నాయకులు మాదినేని వెంకట్ రెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నందా బాల, ఎంపీటీసీ గని వార్డుమెంబర్ కన్నా,సిద్దయ్య, డివిరమణనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కనీస వేతనం అమలు చేయాలి

సెర్ప్ వివోఏల సమ్మె నోటీసు



**పుల్లంపేట,మేజర్‌న్యూస్;** మండలంలోని మహిళా సమైక్య కార్యాలయంలో ఏపీఎం సుబ్బలక్ష్మికి సీఐటీయూ అనుబంధ సెర్ప్ వివో ఏ లు సమ్మె నోటీసు అందజేశారు. గత 20 సంవత్సరాలుగా సేవలందిస్తున్నప్పటికీ కనీస వేతనం అమలు కాకపోవడంతో తక్కువ జీతాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు.తమ కనీసఅవసరాలనుగుర్తించిప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వివో ఏ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు, ప్రతి ఒక్కరికీరూ.10లక్షల ఇన్సూరెన్స్, సర్వేలకు సెల్‌ఫోన్లుసిమ్ రీచార్జ్ ప్రభుత్వమే భరించడం, శ్రీనిధి ఇన్సెంటివ్ వెంటనే అమలు, ఎస్సార్ పాలసీ అమలు, ప్రతినెల 1వతేదీనజీతం, క్షేత్రస్థాయిఉద్యోగభద్రత కల్పించాలని కోరారు.తమ డిమాండ్లు నెరవేర్చకపోతే ఫిబ్రవరి 12న సమ్మె, ఫిబ్రవరి 25న 'చలో విజయవాడ' కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివోఏలుస్వరాజ్యలక్ష్మి,పెంచలయ్య,అమరావతి,బాబు, కమలమ్మ పాల్గొన్నారు.

# వేంపల్లి మల్లయ్యకొండ మహాశివరాత్రి వేడుకలకు హాజరుకండి

– కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతికి ఆహ్వానం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మండలంలోని వేంపల్లి పంచాయతీ,మల్లయ్యకొండపైజరుగనున్న మహాశివరాత్రి వేడుకలకు హాజరుకావాలని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతికి ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు.ఈ మేరకు మంగళవారం బెంగళూరు రోడ్డులోని కేఎంఆర్ బిల్డింగ్ వద్ద ఆయన ఆలయ కమిటీ సభ్యులు బైగారి మధు,బి.బాలసుబ్రహ్మణ్యం నాయుడు, బైగారి ఉదయ్ కుమార్ నాయుడు,బైగారి జగన్నాథ్ నాయుడు, బి.శంకర్, టి.రామూర్తి, కె.వెంకటరమణ ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా ఈనెల 15వ తేదీ (ఆదివారం),16వ తేదీ (సోమవారం) మల్లయ్య కొండపై విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు.15వ తేదీ స్వామివారికి అభిషేకం,16వ తేదీ తిరుణాల బ్రహ్మాండంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ వేడుకలకు ప్రముఖులు హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు.ప్రజలు,భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పసుపులేటి చలపతి మాట్లాడుతూ ఆలయాలు మన సంస్కృతి ,సాంప్రదాయాలకు నిలయాల న్నారు. హిందువులకు అతి పవిత్రమైన పర్వదినాలలో మహాశివరాత్రి ఒకటని తెలిపారు.వేంపల్లి మల్లయ్య కొండలో జరిగే శివరాత్రి వేడుకలకు హాజరవుతానని ఆయన ఆలయ కమిటీకి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎస్.ఏ మస్తాన్,బీవైఎస్ పునీత్,వార్డ్ మెంబర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అనాధవృద్ధులకు అన్నదానం

– పండ్లు, స్వీట్లు పంపిణీ

**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక మధర్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో అనాధవృద్ధులకు అన్నదానం నిర్వహించారు. మంగళవారం టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ బిటెక్ రవి జన్మదినం సందర్భంగా టిడిపి శ్రేణులు వృద్ధులకు అన్నదానం, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆ పార్టీ శ్రేణులు మాట్లాడుతూ తమ అభిమాన నాయకుడు బిటెక్ రవి జన్మదిన వేడుకలను అనాధల మధ్య ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. నియోజకవర్గ ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా బిటెక్ రవి కృషి ఎనలేనిదన్నారు. ప్రతి టిడిపి కుటుంబ సభ్యునికి బిటెక్ రవి అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. బిటెక్ రవి సారధ్యంలో నియోజకవర్గం ప్రగతి వైపు నడుస్తోందన్నారు. ఆయన నిండు నూరేండ్లు సంతోషంగా, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామమునిరెడ్టి, వేంపల్లె పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, నాయకులు ఏమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, మహమ్మద్, ఫయాజ్, జబిబుల్లా, షరీఫ్, సురేష్, బాబు, బాల ప్రతాప్, బాబా, వెంకీ, ప్రశాంత్, హేమంత్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి పెయింటింగ్ వర్క్ షాప్‌కు యోగి వేమన లలిత కళా విభాగం విద్యార్థులు



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** బెంగళూరులోని చాణక్య యూనివర్సిటీలో ఈ నెల 13 నుండి 28 వరకు జరగనున్న జాతీయ స్థాయి సంప్రదాయ చిత్రకళ వర్క్ షాప్‌కి యోగి వేమన విశ్వవిద్యాలయం,లలిత కళా విభాగం బిఎఫ్ఏ విద్యార్థులు ఏ. లావణ్య, బి. గీతాంజలి, ఈ. వెంకట కార్తీక్, పారే ధనంజయలను ఎంపిక చేశారని విభాగం అధిపతి డాక్టర్ కోట మృత్యుంజయ రావు తెలిపారు. ఇండియన్ నాలెడ్జ్ సిస్టం , భారత ప్రభుత్వ విద్యాశాఖ, ఆర్ట్ మేటర్ యువక సంఘం సంయుక్తంగా , చాణక్య యూనివర్సిటీ , బెంగళూరులో ఈ వర్క్ షాప్ జరగనున్నదని, విద్యార్థులు ప్రసిద్ధి చెందిన సాంప్రదాయ చిత్రాల రంగంలోని ప్రసిద్ధుల నేతృత్వంలో మధుభని, గోండు చిత్రకళ , కేరళ కుడ్య చిత్రాలలో 15 రోజులపాటు మెళుకువలు నేర్చుకొంటారని , ఈ మేరకు వసతి , ప్రయాణ చార్జీలుతో పాటు రూ. 10,000/- పది వేల రూపాయలస్టైఫండ్‌ని భారత ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్ బెల్లంకొండ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పుత్తా పద్మ , ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి. శ్రీనివాస్ , ఫైన్ ఆర్ట్స్ విభాగం అధ్యాపకులు వెంకటేష్, చినరాయుడు, ఈరప్ప , వాసవి, చంటి సూరి లు విద్యార్థులను అభినందించారు.

## అధిక దిగుబడులు సాధించేందుకు సహకారం

ఏపీ సీయన్ఎఫ్ డిపిఎం ప్రవీణ్ కుమార్



**రాజుపాళెం,మేజర్‌న్యూస్;** రైతుల పంటపొలాల్లో మట్టి పరీక్షలు నిర్వహించి అందుకు తగ్గట్లుగా పంట సాగులో అధిక దిగుబడులు సాధించేందుకు సహకారం అందిస్తున్నామని పకృతి వ్యవసాయం కడప డిపిఎం ఎస్పీ ప్రవీణ్ కుమార్ అన్నారు మంగళవారం టంగుటూరు గ్రామంలో పకృతి వ్యవసాయం సిబ్బంది ద్వారా పొలాల్లో భూసార పరీక్షల నిర్వహణను పరిశీలించారు ఈ సందర్భంగా డిపిఎం మాట్లాడుతూ మట్టి పరీక్షలు నిర్వహించడం వల్ల భూమి లోకర్బన శాతం పోషకాలు ఎంత సారవంతం ఉన్నది పకృతి వ్యవసాయ సిబ్బంది రైతులకు వివరించగలిగితే అందుకు తగ్గట్టుగా భూసారం పెంచుకునే విధంగా పొలాలను రైతులుఅభివృద్ధి చేసుకోవచ్చని సూచించారు రైతుల వద్దకు వెళ్లి పకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తూ అందుకు తగ్గట్టుగా సూచనలు సలహాలతో పాటు మట్టి పరీక్షలు చేయించేందుకు ప్రోత్సాహంఅందించాలన్నారు విస్తృతంగా మట్టి పరీక్షలు నిర్వహించుకునిపకృతివ్యవసాయసిబ్బందికిసహకరించాలని రైతులకు సూచించారుఈ కార్యక్రమంలో కెసికెనల్ సాగునీటి సంఘాల అధ్యక్షులు సంజీవరెడ్డి వైపి భరత్ మోడల్ మేకర్ ఆదినారాయణ రవి సిబ్బంది పాల్గొన్నారు

## రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కలిసిన ముత్యాల ప్రసాదరావు



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ ను మంగళవారం విజయవాడలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాదరావు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ముత్యాలప్రసాద్ రావు మాట్లాడుతూ దళితులపై వరుసగా జరుగుతున్న హత్యలు,దౌర్జన్యాలు, దాడులపై ఎస్సీ కమిషన్ చైర్మన్ కలిసి వివరించినట్లు తెలిపారు. వీటి పైన వెంటనే ఒక కమిటీని వేసి జిల్లా కలెక్టర్ మరియు కడప సూపర్నెంట్ ఆఫ్ పోలీస్ ద్వారా విచారణ జరిపించాలని, బ్రహ్మంగారిమఠం లో జరిగిన జంట హత్యల కేసు పై దళితులకు జరుగుతున్న అన్యాయం పై ఎస్సీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. దీనిపైన స్పందించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ కడప జిల్లాలో పర్యటించి తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు ప్రసాద్ రావు తెలిపారు.

## కార్యకర్తల సమక్షంలో జన్మదిన వేడుకలను జరుపుకున్న బీటెక్ రవి

**సింహాద్రిపురం మేజర్ న్యూస్:** పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి జన్మదిన వేడుకలు మంగళవారం సింహాద్రిపురంలోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కార్యకర్తల మధ్య బీటెక్ రవి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై చూపిస్తున్న ఈ ప్రేమాభిమానాలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల టీడీపీ సోషల్ మీడియా ఇంచార్జ్ వర్ధన్ రెడ్డి, సింహాద్రిపురం సింగిల్ విండో సోసెటి అధ్యక్షుడు పీజీ.గోపాల్ రెడ్డి,సుదర్శన రెడ్డి, మాధవ్ రెడ్డి, విశ్వనాథ రెడ్డి , మహమ్మద్ రఫీ,జాకీరు తుల్లా ,బాష,స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.



# ఘనంగా బీటెక్ రవి జన్మదిన వేడుకలు

- రక్తదాన శిబిరాలు ఏర్పాటు
- దొండ్ల వాగులో వృషభ రాజులచే ఎడ్ల పందాలు
- రోగులకు రోగులకు బ్రెడ్లు పళ్ళు పంపిణీ
- అనాథ ఆశ్రమలో అన్నదానాలు



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల టిడిపి నియోజవర్గ ఇన్చార్జి రవి 56వ జన్మదిన వేడుకలను పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా మంగళవారం వాడ వాడలా, గ్రామాలలో రవి జన్మదిన వేడుకలను కేకులు కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. రవి జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని బీటెక్ రవి ప్రారంభించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ అమర్నాథ్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రవి పాల్గొని కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అలాగే రవి పుట్టినరోజు సందర్భంగా లింగాల మండలం దొండ్ల వాగు గ్రామంలో లింగాల మండలం టిడిపి అధ్యక్షుడు దేవి రెడ్డి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వృషభ రాజులచే బండలాగు పోటీలను బీటెక్ రవి ప్రారంభించారు అలాగే బీటెక్ రవి జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 150 మంది యువకులు రక్తదానం ఇచ్చినట్లు బ్లడ్ బ్యాంక్ రాజు తెలిపారు. నగర





గుట్టకు చెందిన టిడిపి కార్యకర్త రఘు ఫోటోగ్రాఫర్ రక్తదానం చేశాడు అలాగే కడప జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి హక్కులు గారి విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఏర్పాట్లన్నీ జరిగాయి. అలాగే బీటెక్ రవి జన్మదిన సందర్భంగామంగళవారంఉదయం పార్టీ కార్యాలయంలోఆయనకు టిడిపి నాయకులు, అధికారులు, కార్యకర్తలు , ప్రజలు పుష్పగుచ్చాలు అందించి ఘనంగా జన్మదిన వేడుకలను తెలియజేశారు.

# వెలుగు సంస్థలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం

– డాక్టర్ నాగజ్యోతి ఆధ్వర్యంలో వృద్ధులకు వైద్యపరీక్షలు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు వృద్ధాశ్రమంలో మంగళవారం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆయుష్ శాఖ,ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల,ఆయుర్వేదిక్ మెడికల్ డాక్టర్ టి.నాగజ్యోతి ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ముందుగా వార్డెన్ స్వీటీ ముఖ్య అతిథులను వేదికపైకిఆహ్వానించగావృద్దులుపుష్పాలతో స్వాగతంపలికారు.ఈసందర్భంగా డాక్టర్ టి.నాగ జ్యోతి మాట్లాడుతూవెలుగుకురావడం ఎంతో ఆనందంగా ఉందని,ఇంత మంది వృద్ధుల మధ్య వైద్య శిబిరం నిర్వహిస్తున్నందుకు సంతోషంగా ఉం దన్నారు. ఆయుర్వేదం అనేది తల్లి పాలు వంటిదని, తల్లి పాలలోఎలాంటికల్మషం ఉండదో,ఈ ఆయుర్వేదంలోని ఔషధాలలో కూడా ఎటువంటి కల్మషం ఉండదని తెలిపారు.ఆయుర్వేదంలోని ప్రయోజనాలను,ఎంతో చక్కగా వివరించి అవ సరమైన వారికీ సలహాలు,సూచనలు అందించారు. వృద్దలకు సీజనల్ వ్యాధులకు అనుగుణంగా, సరిపడా మందులను అందిచారు.వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ టి.నాగజ్యోతి మా వెలుగు వృద్ధాశ్రమానికి విచ్చేసి ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసి వృద్దులకు ఉచితంగా మందులను అందజేసినందుకు అభినందిస్తూ ఇలాంటి మరిన్ని వైద్య శిబిరాలను మదనపల్లె చుట్టుపక్కల నిర్వహించి,ప్రజలకు మంచి ఆరోగ్యం అందిచాలని కోరారు.ఇందులో



భాగంగా వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,వెలుగు కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మి మరియు వెలుగుసిబ్బందిఅందరూకలసి డాక్టర్ టి.నాగ జ్యోతిని శాలువాతో సత్కరించి మొమెంటోను అందజేశారు.ఈ కార్యక్రమంలో వెలుగు ప్రిన్సిపాల్ లీనా కుమారి,వార్డెన్ స్వీటీ,సోషల్ వర్కర్ గీత,ఏఎన్ఎం గీత,సిబ్బంది,వృద్దులు పాల్గొన్నారు.

## వైఎస్ షర్మిల రెడ్డి చేపట్టే ఉపాధి హామీ పరిరక్షణ యాత్రను జయప్రదం చేయండి

పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్:** వేముల మండలం చాగలేరు,గొల్లగూడూరు గ్రామము లలోని ఉపాధీహామీ కార్మికులను కలిసీన పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి,వేముల మండలం అధ్యక్షులు వెంకటేష్ బాబు, పులివెందుల నియోజకవర్గ కిసాన్ సెల్ అధ్యక్షులు బద్రీనాథ్,మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మాబు,జిల్లా కార్యదర్శి సాయి కుమార్ రెడ్డి, నాయకులు సాయి,సంజయ్,ప్రమోద్ తధీతరులు ఈ కార్యక్ర పాల్గొన్నారు.ఈ నెల 14వ తేదీన కడప జిల్లాలో వై ఎస్ షర్మిల రెడ్డి ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు తెలియ చేశారు. వారు మాట్లాడుతు మహాత్మ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్రతో ఉన్నదని తెలిపారు. పేదల ఉపాధి పై దాడి చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని,ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకునేందుకు గ్రామ గ్రామంలో ఉద్యమ రూపంలో పోరాటం చేయాలని, ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఉపాధి హామీ సంరక్షణ యాత్ర చేపడుతున్నట్లు కడప జిల్లాకు ఈ నెల 14 వ తేదీ న రానున్నట్లు తెలియజేశారు. కావున ఉపాధీ హామీ పరిరక్షణ యాత్రను జయప్రదం చేయాలని ఉపాధీహామీ కార్మికులకు తెలియజేసారు.

# తమలపాకు తోటల పరిశీలన

ఎండు తెగులు నివారణపై రైతులకు సూచనలు

**చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ :** మండలంలోని కొలుములపల్లి గ్రామంలో తమలపాకు తోటలను కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా. ఎస్. మానస, మండల ఉద్యాన మరియు వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తమలపాకు తోటల్లో ఎండు తెగులు ప్రధాన సమస్యగా ఉన్నట్లు గుర్తించారు. ఈ తెగులును సమగ్ర యాజమాన్య పద్ధతులు అమలు చేసినప్పుడే సమర్థవంతంగా నియంత్రించవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు. ఎండు తెగులు నియంత్రణకు రైతులు అనుసరించాల్సిన పద్ధతులుగా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జొన్న లేదా మొక్క జొన్నతో పంటమార్పిడి చేయాలని సూచించారు. అలాగే ఎకరానికి ఒక టన్ను చొప్పున జిప్సమ్ వేసి అవిశ నాటటానికి ముందే కలియదున్నాలని తెలిపారు. తెగులు ఎక్కువగా ఆశించే తోటలలో నవంబరు నుండి ఫిబ్రవరి వరకు నెలకు ఒకసారి చొప్పున మొత్తం నాలుగు సార్లు 1 శాతం బోర్డో మిశ్రమాన్నిపాదుల్లో పోయాలని, అదే సమయంలో 15 రోజులకు ఒకసారి చొప్పున మొత్తం ఎనిమిది సార్లుఆకులపైపిచికారీ చేయాలని సూచించారు. ఇంకా, ఒక కిలో ట్రైకోడెర్మా విరిడి అనే జీవ శిలీంద్రనాశినిని 90 కిలోల పశువుల ఎరువు మరియు 10 కిలోల వేపపిండితో కలిపి 15 రోజుల పాటు వృద్ధి చేసి, ఎకరా తోటలో వేయడం ద్వారా తెగులు ఉధృతి గణనీయంగా తగ్గుతుందని



తెలిపారు. ప్రత్యామ్నాయంగా ట్రైకోడెర్మా విరిడి ద్రావణాన్నిఎకరాకుఒకలీటరుచొప్పున సంవత్సరానికి మూడు నుంచి నాలుగు సార్లు డ్రిప్ ద్వారా వదిలితే కూడా తెగులు ఆశించకుండా సమర్థంగా నియంత్రించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన అధికారి రెడ్డయ్య , వ్యవసాయ అధికారిఈశ్వర్ ,డిఆర్సీ పద్మజ , సెరికల్చర్ టీఓ , ఆర్ఎస్కే సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు



- వైకాపా పాలనలో వక్ఫ్ భూములు అన్యాక్రాంతం
- ఆ పార్టీ నాయకులు వాస్తవాలు గ్రహించి మాట్లాడాలి
- జామియా మసీదు కమిటీ,టిడిపి మైనార్టీ నాయకుల విమర్శలు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక కృషిచేస్తోందని,గతవైసిపిపాలనలో వక్ఫ్ భూములు అన్యాక్రాంతమయ్యాయని,ఆ పార్టీ నాయకులు వాస్తవాలు గ్రహించి మాట్లాడాలని జామియా మజీద్ కమిటీ సభ్యులు,టిడిపి మైనార్టీ నాయకులు పేర్కొన్నారు.మంగళవారం టిప్పు సుల్తాన్ మైదానంలోని మసీదు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జామియా మజీద్ కమిటీ అధ్యక్షుడు గౌస్ మొహిద్దిన్,ఉపాధ్యక్షులు పి.సర్దార్ ఖాన్ (కేజీఎస్),సెక్రటరీ సికిందర్ అలీ ఖాన్,మెంబర్లు అబూబకర్,సాజిద్ అలీ ఖాన్, ఖాసీం టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎస్.ఎం.రఫీ,టిడిపి మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎస్.ఏ మస్తాన్,గౌస్,షాబీర్ అహ్మద్,సయ్యద్ ఇక్బాల్,సుల్తాన్ సయ్యద్ మొహిద్దిన్, బావాజాన్, దాదు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రముఖ నాయకులు మాట్లాడుతూ పలువురు వైయస్సార్సీపీ నాయకులు మదనపల్లి పట్టణంలోని వక్ఫ్ భూములలో ఎదో జరిగిపోతోందని జిల్లా కలెక్టరుకి వినతి పత్రం అందజేయడం విడ్డూరంగా ఉందన్నారు.వాస్తవానికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వక్ఫ్ ఆస్తుల పరి రక్షణకు చర్యలు తీసుకోవడమే కాకుండా ఆదాయ వనరులను పెంచేందుకు కృషి చేస్తుందన్నారు. మదనపల్లెలో వక్ఫ్ ఆస్తులను కాపాడిన ఘనత ఎమ్మెల్యే షాజహాన్ బాషాదేనన్నారు.గత వైసిపి పాలనలో టిప్పు సుల్తాన్ మైదానంలోని వక్ఫ్ భూమిలో నిరుపేదలు షెడ్లు నిర్మించుకొని వ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తుంటే వాటిని తొలగించి పేదల పొట్టకొట్టారని విమర్శించారు. అప్పుడు టిప్పు సుల్తాన్ మైదానం ఒక యుద్ధ భూమిని తలపించిందని 18 సీఐలు,ఇద్దరు డీఎస్పీల సమక్షంలో వాటిని తొలగించార న్నారు. అడ్డుకోవడానికి ప్రయత్నించిన ప్రస్తుత ఎమ్మెల్యే గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్నారని ఆయనను హౌస్ అరెస్ట్ చేశారని,టిడిపి నాయకులను దరిదాపులకు రానీయలేదన్నారు.అప్పట్లో నోరులేని వైసిపి ముస్లిం మైనార్టీ నేతలు,ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని మాట్లాడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అంతేకాకుండా అప్పట్లో వైసిపి నేత, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ జఖీయా ఖానం అల్లుడికి 300 సెంట్లు కట్టబెట్టిన సంగతి తెలియదా అని ప్రశ్నించారు.అప్పటి వైసిపి ఎమ్మెల్యే అంటే ఆ పార్టీ నేతలకు విపరీతమైన భయమని, ఆయనను ప్రశ్నించే దమ్ము ధైర్యం ఎవరికి లేదని ఎద్దేవాచేశారు.ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు వక్ఫ్ ఆస్తులను కాపాడడానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, అదేవిధంగా వక్ఫ్ భూము లను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని ప్రశంసించారు.ఇప్పటికైనా వైసీపీ మైనార్టీ నాయకులు లేనిపోని విమర్శలు మానుకోవాలని,లేదంటే తగినరీతిలో బుద్ధిచెబుతామని హెచ్చరించారు.

# మసీదులో రాజకీయ ఆర్భాటాలు తగదు

### ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఇర్ఫాన్ భాష



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్ :** నజురుల్లా షా మసీదులో రాష్ట్ర షేక్ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్ కు నిర్వహించిన సన్మానం మసీదు ను అపవిత్రం చేయడమే అని కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ ఇర్ఫాన్ భాష విమర్శించారు. మంగళవారం కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నజురుల్లా షా మసీదులో టీడీపీ నాయకుల సన్మాన కార్యక్రమంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మసీదు అనేది ప్రతి ఒక్కరూ సమానంగా నిలబడి నమాజ్ చేసే పవిత్ర ప్రార్థనా స్థలమని, అలాంటి ప్రదేశాలను రాజకీయ లేదా ప్రభుత్వ కార్యక్రమాలకు వేదికలుగా మార్చడం ఖురాన్ ఆదేశాలకు పూర్తిగా విరుద్ధమని స్పష్టం చేశారు. పవిత్ర స్థలాలను రాజకీయ వేదికలుగా మార్చడం పట్ల తీవ్రంగా ఖండించారు. సన్మాన కార్యక్రమాలకు ప్రత్యేక హాళ్లు, ఫంక్షన్ హాళ్లు వినియోగించాలని సూచిస్తూ, అవసరమైతే తమ సొంత చాంద్ హాల్ ను కార్యక్రమం చేయడానికి ఇచ్చేవాడినని ఇర్ఫాన్ భాష స్పష్టం చేశారు. ప్రొద్దుటూరు ముస్లిం ప్రజలు మరియు అన్ని పార్టీలకు చెందిన ముస్లింలు ఈ కార్యక్రమం చూసి దిగ్రాంతి చెంది బాధ పడుతున్నారనిఎద్దేవాచేశారు. ఈ ఘటనపై ప్రొద్దుటూరుకు చెందిన మత పెద్దలు, ఆలీములు, ముఫ్తీలు మౌనం వీడి ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వాలని కోరారు. రాజ్యాంగం ప్రకారం భారత్ లౌకిక దేశమని, మత సంస్థల వ్యవహారాల్లో ప్రభుత్వం లేదా రాజకీయ నాయకుల జోక్యం ఉండకూడదని తెలిపారు. దేవాలయాలు, మసీదులు, చర్చిలు వంటి మత సంస్థల్లో రాజకీయాలకు ఎలాంటి స్థానం లేదని పేర్కొన్నారు. అంజుమన్ అహలే ఇస్లాం కమిటీ రాజకీయ పార్టీలకు అతీతంగా, పూర్తిగా స్వతంత్రంగా పనిచేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వంతో చెట్టపట్టాలు వేసుకొని తిరుగుతూ, మసీదు వ్యవహారాల్లో రాజకీయ ప్రభావం చూపుతున్నారనే తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయని అన్నారు.ప్రొద్దుటూరులో కొంతమంది ముస్లిం వ్యక్తులు ఒక రింగ్ లా తయారై అంజుమన్ కమిటీని తమ చేతుల్లో బంధించి శాసిస్తున్నారని, ఈ రింగ్ రాజకీయాలు మసీదుల పవిత్రతను మంటగలుపుతున్నాయనిఘాటుగా వ్యాఖ్యానించారు. మసీదు కమిటీల్లో ప్రెసిడెంట్లు, సభ్యులు ఐదు పూట్ల నమాజ్ కట్టుబడి పాటించే వారికే అవకాశం ఉండాలని సూచించారు. మసీదులో ప్రార్థనకు వచ్చే ప్రతి ఒక్కరూ సమానులే ఎవరూ ఎక్కువ, తక్కువ కాదనే సూత్రాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.మసీదుల్లో ఇలాంటి సన్మానాలు, కార్యక్రమాలుజరగడం చూసి ముస్లిం ప్రజలందరూ విస్తుపోయి,తీవ్రఆగ్రహంవ్యక్తం చేస్తున్నారని తెలిపారు.భవిష్యత్తులోఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పవిత్ర మసీదులు సన్మానాలకు నిలయంగా మారకూడదని,ప్రార్థనాస్థలాల గౌరవాన్ని కాపాడటం సమాజం మొత్తం బాధ్యత అని తెలిపారు.

# రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్;**
ఎన్నికల మేనిఫెస్టోలో రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేస్తామన్న కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కరయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ప్రొద్దుటూరు లో రజక వృత్తిదారుల సమస్యలు తెలుసుకునేందుకు విచ్చేసిన సందర్భంగా ఎన్నికల ప్రణాళిక హామీ అమలుకై ఈనెల 20వ తేదీ శుక్రవారం తాడేపల్లిలో సంఘం ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజకులకు సామాజిక రక్షణ చట్టం వెంటనే ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయాలని, రజక కార్పొరేషన్ కు ప్రతి సంవత్సర రాష్ట్ర బడ్జెట్లో కనీసం 1000 కోట్ల రూపాయలు కేటాయించి ఆ నిధులను 90 శాతం సబ్సిడీతో ప్రతి రజక కుటుంబానికి 3 లక్షల రూపాయల చొప్పున బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని రజక లాండ్రీ వృత్తిదారులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు సబ్సిడీపై మంజూరు చేయాలని, సామాజిక సేవా వృత్తి నిర్వహిస్తున్న రజకుల శ్రమను గుర్తించి 50 సంవత్సరాలు వయసు పూర్తయిన రజకులకి వృద్ధాప్య (చేనేత, గౌడ, మత్స్యకారులు మాదిరిగా) వృద్ధాప్య పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ జీవో ఎంఎస్ నెంబర్ 27 ప్రకారం వివిధ ప్రభుత్వ డిపార్ట్మెంట్లో ఖాళీగా ఉన్న దోబీ పోస్టులు రజక యువతీ యువకులకు భర్తీ చేస్తూ ఉపాధి కల్పించాలని, వృత్తిచెరువులు, ధోబి ఘాట్ స్థలాలపై రజకులకే పూర్తి హక్కు కల్పించాలని కోరారు. రజక యువతీ యువకులకు ప్రతి జిల్లాలో ఆధునాతనమైన యంత్రాల వినియోగంపై స్కిల్ ట్రైనింగ్ సెంటర్ లో శిక్షణ ఇచ్చి ఆదరణ పథకం అమలుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను కూటమి ప్రభుత్వం వెంటనేపరిష్కారించాలని,ఎన్నికల ప్రణాళిక హామీలుఅమలుజరిగేందుకుజరుగుచున్న ఈ మహాధర్నాలోరజక ఉద్యోగ కార్మిక, వృత్తిదారులు, మహిళలు, యువతీ యువకులందరూ ఫిబ్రవరి 20వ తేదీ శుక్రవారంఉదయం 10 గంటలకు తాడేపల్లి మెయిన్ రోడ్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌విగ్రహం వద్ద జరుగుతున్న"మహాధర్నా"నందుపాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీను, సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా చేనేత సంఘం అధ్యక్షుడు ఓబులేసు,ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం పట్టణ సభ్యులు జయనరసింహులు, షేక్షావలీ, కొండయ్య,రాజ, బాల సుబ్బయ్య, బాలాజీ, వెంకట సుబ్బయ్య, శ్రీను, నాగేంద్ర, నాగార్జున, సుజాత, పద్మ, లక్ష్మీ, యశోద తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడిగా శ్రీనివాసులు



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మారుతీ ఆటో డ్రైవర్ల యూనియన్ అధ్యక్షుడిగా శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం ఎన్టీఆర్ సర్కిల్లో సిఐటియు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, కార్యదర్శి ప్రభాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో ఆటో యూనియన్ ఎన్నికలు నిర్వహించారు. ఉపాధ్యక్షులుగా మోహన్,వెంకటేష్‌ప్రధానకార్యదర్శిగావిశ్రీనివాసులు, సహాయ కార్యదర్శులుగా ఆనంద్, ప్రసాద్ కోశాధికారిగా చిన్నాలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు రోడ్డు నియమ నిబంధనలు పాటిస్తూ చట్టానికి అనుగుణంగా నడుచుకోవాలన్నారు. మీ సమస్యలపరిష్కారానికి సిఐటియు అండగాఉంటుందని హామీ ఇచ్చారు. ఏఎస ఐ నజీర్ భాషా మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు రికార్డులతో పాటు లైసెన్స్ తప్పకుండా ఉంచుకోవాలి, అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని రోడ్డు భద్రతనియమనిబంధనలుపాటించిక్షేమంగాడ్రైవింగ్‌చేయాలని సూచించారు. కార్యక్రమంలోమండలంలోని ఆటో డ్రైవర్లు, సిఐటియు సభ్యులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఉండ్రా నరసింహులుకు ఘన సన్మానం




**పోరమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్లలోని ఏపీటీఎఫ్ రీజియన్ కార్యాలయంలోఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు అందుకున్న ఉండ్రా నరసింహులు ను పోరుమామిళ్ల ఎంఈఓ1,2 బి. కోడూరు ఎంఈఓ వెంగటయ్య, కొండిశెట్టి, రాజశేఖరరెడ్డి, మరియు ఉపాధ్యాయుల ఆధ్వర్యములో ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలోరీజియన్‌సలహాదారులు రమణారెడ్డి మాటాడుతూ నరసింహఉన్నతమైన,నైతికవిలువలు కలిగిన వ్యక్తి, తోటి ఉపాధ్యాయులతో సమస్యల గురించి చర్చించి పరిష్కారము చెయ్యడములో మంచి నైపుణ్యం కలిగిన వ్యక్తి అని తెలిపారు. ఎంఈఓ రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ విద్యాశాఖలో సిఆర్ పి ల సేవలు మరచిపోలేమని రాష్ట్రంలో సీఆర్పి వ్యవస్థను 2012లో మెరిట్ కం రోస్టర్ విధానంలో నియమిచడం జరిగింది.తదుపరి, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 2023 జూలై నుండిజీవో నెం. 65 ద్వారా సీఆర్పిలను సిఆర్ఎం టి లుగా మార్పు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమములో స్టేట్,జిల్లా,మండల బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# గుండెపోటుతో డ్రైవర్ మృతి

### అనాధలైన ముగ్గురు పిల్లలు



**పులివెందుల మేజర్‌న్యూస్:**
పులివెందుల పట్టణంలోని కడప రోడ్ సమీపంలో హెచ్.పీ గ్యాస్ గోడౌన్ వద్ద మోపురి రాజా అనే వ్యక్తి డ్రైవర్ పనిచేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. భార్య 2020వ సంవత్సరంలో కరోనాతో మృతి చెందింది. అప్పటినుంచి ఇద్దరు కుమార్తెలను ఒక కుమారుడును రాజా పోషిస్తూ ఉన్నాడు లింగాల మండలం దిగుపల్లి గ్రామానికి చెందిన రాజా పులివెందులలో హెచ్.పీ గ్యాస్ గోడౌన్ వద్ద నివాసం ఉంటున్నాడు ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం చాతినొప్పి రావడంతో గుండెపోటుతో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. తల్లిదండ్రులను కోల్పోవడంతో ముగ్గురు పిల్లలు అనాధలు అయ్యారు. అయ్యో పాపం అంటూ స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు



# రజక వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలి

■ 20న మహా ధర్నాకు రజకులు పాల్గొనాలి ■ ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కరయ్య

**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్ ;** రజక వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కరయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ప్రొద్దుటూరు లో రజక వృత్తిదారుల సమస్యలు తెలుసుకునేందుకు విచ్చేసిన సందర్భంగా ఎన్నికల ప్రణాళిక హామీ అమలుకై ఈనెల 20వ తేదీ శుక్రవారం తాడేపల్లి లో సంఘం ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాకు సంబంధించిన కరపత్రాలతో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేస్తామన్న కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రజకులకు సామాజిక రక్షణ చట్టం వెంటనే ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయాలని, రజక కార్పొరేషన్ కు ప్రతి సంవత్సర రాష్ట్ర బడ్జెట్లో కనీసం 1000 కోట్ల రూపాయలు కేటాయించి ఆ నిధులను 90 శాతం సబ్సిడీతో ప్రతి రజక కుటుంబానికి 3 లక్షల రూపాయల చొప్పున బ్యాంకుల ద్వారాసబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని రజక లాండ్రీవృత్తిదారులకు200యూనిట్లు ఉచిత విద్యుత్తు సబ్సిడీపై మంజూరు చేయాలని, సామాజిక సేవా వృత్తి నిర్వహిస్తున్న రజకుల శ్రమను గుర్తించి 50 సంవత్సరాలు వయసు పూర్తయినరజకులకి వృద్ధాప్య (చేనేత, గౌడ, మత్స్యకారులు మాదిరిగా) వృద్ధాప్య పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ జీవో ఎంఎస్ నెంబర్ 27 ప్రకారం వివిధ ప్రభుత్వ డిపార్ట్మెంట్లో ఖాళీగా ఉన్న దోబీ పోస్టులు రజక యువతీ యువకులకు భర్తీ చేస్తూ ఉపాధి కల్పించాలని, వృత్తిచెరువులు, ధోబి ఘాట్ స్థలాలపై రజకులకే పూర్తి హక్కు కల్పించాలని కోరారు. రజక యువతీ యువకులకు ప్రతి జిల్లాలో ఆధునాతనమైన యంత్రాల వినియోగంపై స్కిల్ ట్రైనింగ్ సెంటర్లో శిక్షణ ఇచ్చి ఆదరణ పథకం అమలుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను కూటమి ప్రభుత్వం వెంటనే పరిష్కారించాలని, ఎన్నికల ప్రణాళిక హామీలు అమలు జరిగేందుకు జరుగుచున్న ఈ మహాధర్నాలో రజక ఉద్యోగ కార్మిక,



వృత్తిదారులు, మహిళలు, యువతీ యువకులందరూ ఫిబ్రవరి 20వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు తాడేపల్లి మెయిన్ రోడ్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జరుగుతున్న "మహా ధర్నా" నందు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్రజక వృత్తిదారులసంఘం రాష్ట్ర కార్యదర్శిశ్రీను,సిఐటియుజిల్లాకార్యదర్శి సత్యనారాయణ, జిల్లా చేనేత సంఘం అధ్యక్షుడు ఓబులేసు, రజక వృత్తిదారు సంఘం పట్టణ అధ్యక్షుడు బాలసుబ్బయ్య కార్యదర్శి నాగేంద్ర, సభ్యులు జయనరసింహులు,షేక్షావలీ, కొండయ్య, రాజ, బాలాజీ, వెంకట సుబ్బయ్య, శ్రీను, నాగార్జున, సుజాత, పద్మ, లక్ష్మీ, యశోద తదితరులు పాల్గొన్నారు.

# ఆల్మట్టి ఎత్తు పెంచితే ఆంధ్రుల నోట్లో మట్టే

– డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

**వేంపల్లె మేజర్ న్యూస్:** ఎగువ రాష్ట్రమైన కర్ణాటక ప్రభుత్వం కృష్ణానదిపై నిర్మించిన ఆల్మట్టి ఎత్తు పెంచితే దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ప్రజల నోట్లో మట్టి కొట్టినట్లే అని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్. తులసిరెడ్డి అన్నారు. ఆల్మట్టి డ్యాం ఎత్తు ద్వారా క్రిందికి నీళ్లు రావడం కష్టమవుతుందని, దీంతో ఏపి రాష్ట్రానికి సాగునీటి ప్రాజెక్టులైన కృష్ణా డెల్టా, నాగార్జున సాగర్, శ్రీశైలం ఆధారంగా నిర్మితమైన తెలుగుగంగ, గాలేరునగరి, హంద్రీనీవా, వెలుగొండ ప్రాజెక్టులు నిరుపయోగం అవుతాయనిమండిపడ్డారు. దీనికితోడుగా తెలంగాణ రాష్ట్రం పాలమూరు–రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకాలను అక్రమంగా నిర్మిస్తోందని, వీటిపై ఎలాంటి అనుమతులు లేవన్నారు. వీటన్నింటినీ అడ్డుకునేందుకు ఏపి ప్రభుత్వం రాజకీయ పరంగా, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే రాష్ట్రంలో రైతుల పరిస్థితి చాలాదయనీయంగాఉందని,ఏ పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు లబోదిబో అంటున్నారని, అప్పుల ఊబిలోకూరుకుపోయిఆత్మహత్యలుచేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి కారణం రాష్ట్రబడ్జెట్లో వ్యవసాయరంగానికి తక్కువ నిధులు



కేటాయింపు, కేటాయించిన నిధులను కూడా ఖర్చు పెట్టకపోవడమేఅన్నారు. ఈసారిబడ్జెట్‌లోనైనా వ్యవసాయ,సాగునీటిఅనుబంధరంగాలకు అధికంగా నిధులుకేటాయించాలనితులసిరెడ్డి డిమాండ్ చేశారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లకు పకడ్బందీ ప్రణాళిక

**ఖాజీపేట మేజర్ న్యూస్ :** మండలంలోనే ప్రసిద్ధ క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ నాగ నాదేశ్వర స్వామి క్షేత్రంలో మహాశివరాత్రి సందర్భంగా జరిగే పూజా కార్యక్రమాలు, దర్శన ఏర్పాట్లు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఖాజీపేట తహసిల్దార్ వెంకటరమణమ్మ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంగళవారం ఖాజీపేట తహసిల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా స్థానిక భక్తులతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకునే అవకాశం ఉందని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొనిఎక్కడా ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా దర్శన ఏర్పాట్లు, భద్రత, పారిశుధ్యం, త్రాగునీరు, విద్యుత్, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య సదుపాయాలు, రవాణా సౌకర్యాలు ముందస్తు ప్రణాళికతో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సామాన్య భక్తుల సౌకర్యమే ప్రభుత్వ ప్రథమ లక్ష్యం అని పేర్కొంటూ, ప్రతి శాఖ తమ బాధ్యతలను సమన్వయంతో, పని చేయాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో నాగ నాదేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ఆలయ చైర్మన్ గంగవరం వెంకట సూర్య సుమన్ రెడ్డి, సిఐ వంశీధర్, పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయిలో సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికే సమావేశం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** క్షేత్ర స్థాయిలో సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికే నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించామని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చేరుకూరి అధ్యక్షతన ప్రొద్దుటూరు నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశానికి ముఖ్య అతిధులుగా ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తోపాటు ప్రొద్దుటూరు ఏఎస్పి విభూకృష్ణ, డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, జమ్మలమడుగు ఆర్డిఓ సాయిశ్రీ, కడప జడ్పీ సీఈవో ఓబులమ్మ, ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి, తహసీల్దార్ గంయ్య తదితరులు పాల్గొన్నారు. సమీక్షలో భాగంగా ప్రొద్దుటూరు నియోజకవర్గ స్థాయిలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, వివిధ శాఖల వారీగా నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ అజెండా ప్రకారం పనులు జరిగే సమయంలో క్షేత్ర స్థాయిలో సమస్యల పట్ల చర్చ, పరిష్కార మార్గాలపై చర్చించామని తెలిపారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పట్టణంలో వున్న సమస్యలు, అధికారుల ప్రణాళిక గురించి వివరించారు.



# డిగ్రీ విద్యార్థులకు చివరి అవకాశం

పెండ్లిమర్రి, మేజర్ న్యూస్ : యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలో డిగ్రీ కళాశాలల విద్యార్థులు పెండింగ్ సబ్జెక్టులను ఒకేసారి రాసుకునే అవకాశాన్ని కల్పించినట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధికారిప్రొఫెసర్ కె.ఎస్.వి. కృష్ణారావు తెలిపారు. 2010 నుంచి డిగ్రీ చదివి ఉత్తీర్ణులైన విద్యార్థులు పరీక్షలురాసుకునేఅవకాశంకల్పించాలనిపూర్వ విద్యార్థుల నుంచి, పలు సంఘాల నుంచి, కళాశాల నుంచి అభ్యర్థనలు రావడంతో విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ స్పందించి అనుమతి ఇచ్చారని తెలిపారు. 2010 నుంచి 2019 సంవత్సరాలలో డిగ్రీ చదివి సబ్జెక్టులు పెండింగ్లో ఉంచుకున్న విద్యార్థులకు ఇదొక అద్భుత అలానే చివరి అవకాశమ న్నారు. 2010 నుండి2014 బ్యాచ్‌లైన బి.ఎ./బి.కాం./బీఎస్సీ ./బి.బి.ఎం./బి.బి.ఎ., బి.సి.ఎ) మూడేళ్ల డిగ్రీ వార్షిక పరీక్షలకు హాజరు కావచ్చన్నారు. అలానే 2015 నుండి 2019 బ్యాచ్‌లలో 1,2,3,4,5,6 సెమిస్టర్ విధానంలో చదివిన విద్యార్థులు ఆ పరీక్షలు రాసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ నెల 12 నుంచి మార్చి 16వ తేదీలోపు ఆన్‌లైన్లో పరీక్ష దరఖాస్తును అప్‌లోడ్ చేయాలని తెలిపారు. అపరాధ రుసుం తో మార్చి 25వ తేదీ వరకు గడువు ఉందన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తులను సమర్పించవచ్చన్నారు. వివరాలకు www.yvuelams.in వెబ్‌సైట్ ను సంప్రదించాలని సూచించారు.

# మారెడ్డి రవీంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని లోపట్నూతల గ్రామంలో మంగళవారంపులివెందుల టీడీపీ ఇన్‌చార్జి మారెడ్డి రవీంద్రారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని, టీడీపీ నాయకులు సుధాకర్ రెడ్డి, గంగా ముని, వివేక్ యాదవ్‌తదితరులు కేక్ కట్ చేసి, టీడీపీ కార్యకర్తలకు మరియు గ్రామంలోని పిల్లలకు కేక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారెడ్డి రవీంద్రారెడ్డినియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న నాయకుడని, ప్రజల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుంటారని కొనియాడారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఇన్నోవా వాహనం

– ఇరువురికి తీవ్ర గాయాలు.. పరిస్థితి విషమం

– కడప రిమ్స్ హాస్పిటల్‌కు తరలింపు




**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** పెండ్లిమర్రి మండలం,, పాత సంగటి పల్లె పంచాయతీ, పాత సంగటిపల్లె హరిజనవాడకు చెందిన పిల్ల చెన్నుగాళ్ళ మురళి, కొండూరు నాగయ్యలు ద్విచక్ర వాహనంలో కడప , పులివెందుల రోడ్డుపైకి వస్తూ ఉండగా పులివెందుల చెందిన ఓ ఇన్నోవా వాహనం పులివెందుల నుండి కడప కు వెళ్తూ వీరిని ఢీ కొనడం జరిగింది... ఆ క్రమంలో తీవ్రగాయాలైన ఇరువురిని కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించడం జరిగింది. తగిలిన గాయాలను బట్టి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది... జరిగిన సంఘటన తెలుసుకున్న పెండ్లిమర్రి పోలీసు వారు సంఘటన స్థలానికి వచ్చి వాహనాలను స్టేషన్‌కు తరలించారు. ప్రమాదఘటనకు ముఖ్య కారణం స్పీడ్ బ్రేకర్‌లు లేకపోవటమే...ఇటీవలరహదారినూతనమరమ్మతులు చేపట్ట డంతో సంగటిపల్లి క్రాస్ రోడ్డులోఉన్న స్పీడ్‌బ్రేకర్లను తొలగించడంతో ఈ సంఘటన జరిగినట్లుగాసంఘటనస్థలంలోకొద్దిమంది చర్చించుకోవడం కొసమెరుపు.....



# కక్షపూరితంగా ఓ రైతు పొలంలోనే దారి కేటాయించడం అన్యాయం

**- రైతుల భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలి - తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ (ఎంఎల్) ఆధ్వర్యంలో ధర్నా- సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి విశ్వనాథ**




**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** వ్యవసాయ పొలాలకు రైతులకు అనుకూలంగా దారి కేటాయించడం మంచిదేనని కానీ రెవెన్యూ అధికారులు కక్షపూరి తంగా ఓ రైతు పొలంలోనే మొత్తం దారి కేటాయిం చడం అన్యాయమని సిపిఐ (ఎంఎల్ )లిబరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాధ పేర్కొన్నారు. మంగళవారం సిపిఐ (ఎంఎల్ )లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి విశ్వనాధ మాటా ్లడుతూ మండల పరిధిలోని శెట్టి పల్లి పంచాయితీ పరకల బండ గ్రామంలో బోడే నాయక్ కుమారుల భూమిలో దారి కోసం వేరే గ్రామానికి చెందిన రఘునాయక్ ఇబ్బంది పెట్టడం చాలా దారుణమని ఆయన ఆరోపించారు దానికోసం బాధితుల భూమిలో దారి కావాలని దౌర్జన్యం చేయడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. రెవెన్యూ అధికారులు కానీ రఘు నాయక్ కు వంత పాడడం దారుణం అన్నారు. తక్షణమే రెవిన్యూ అధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 70 సంవత్సరాలకు పైగా బాధితుల అనుభవంలో ఆ భూమి ఉందన్నారు. వేరే గ్రామానికి చెందిన వ్యక్తి మధ్యలో దారి కావాలని బాధితులను భయభ్రాంతులకు గురిచేయడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రశాం తంగా ఉన్న గ్రామాలలో సమస్యలను సృష్టిస్తూ ఇబ్బందులు పెట్టడం తగదన్నారు. దారి కావా లంటే భూమి మధ్యలో లేకుండా ఒకవైపు కేటా యించి సమస్యలు లేకుండా చూడాలని ఆయన అధికారులను కోరారు. అనంతరం మండల తహ సిల్దారు సుబ్రమణ్యం రెడ్డికి వినతి పత్రం సమర్పించి రైతుల భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ ) లిబరేషన్ నాయకులు చలపతి, రెడ్డి ప్రసాద్, బాబు నాయక్ ,, లలితమ్మ,ప్రసాద్ నాయుక్, బాధితులు పాల్గొన్నారు

తహశీల్దార్ వివరణ : ఈ విషయంపై తాసిల్దార్ ను వివరణ కోరగా ఓ రైతు తమ పొలానికి దారి కొరకుకలెక్టర్కుఅర్జీ పెట్టుకోగా పరిశీలించి ప్రభుత్వ భూమిలో దారి కేటాయించినట్లు తెలిపారు.



# నిస్వార్థ సమాజ సేవకు చిరునామా హెల్పింగ్ మైండ్స్

**- అనాథ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహణ**



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** బి.కొత్తకోట హంద్రీ - నీవా కాలువ వద్ద విషం తాగి ఆత్మ హత్యయత్నం చేసిన వృద్ధుడిని స్థానికులు గమ నించి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా అతని పరిస్థితి విషమించడంతో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ జిల్లా ఆసుపత్రిలో మరణించిన వృద్ధుడిని మార్చురీలో ఉంచారు. నాలుగు రోజుల నుండి అతని కుటుంబ సభ్యులుఎవరూముందుకురాకపోవడంతో బి.కొత్తకోటపోలీస్‌శాఖవారు హెల్పింగ్ మైండ్స్ బృందానికి సమాచారం ఇవ్వగా అతని దహన సంస్కారాలు హిందు సాంప్రదాయబద్ధంగా పవిత్ర ంగా నిర్వ హించిమానవత్వాన్నిచాటుకున్నారు. ఈ సంద ర్భంగాహెల్పింగ్‌మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ ఏ మృతదేహాన్ని కూడా అనాథగా వదలకుండా మేమున్నామంటూ ఆఖరి మజిలీని వారివారి మతానుసారంగా సాంప్ర దాయ బద్ధంగా నిర్వహిస్తూ తమ సంస్థ సేవలు ముందుకు సాగుతున్నాయని మదనపల్లి పరిధిలో ఎవరైనా అనాథలుగా చనిపోతే వారి కుటుంబ సభ్యులు రక్తసంబంధీకులు రాకపోతే ఆత్మబంధు వులుగా హెల్పింగ్‌మైండ్స్‌సంస్థముందుంటుందని పేర్కొ న్నారు. కులాలకు,మతాలకు అతీతంగా హెల్పింగ్ మైండ్స్ బృందం అందిస్తున్న సేవలను పోలీస్‌శాఖ వారుఅభినందించారు. ఈకార్యక్ర మంలోహెడ్ కానిస్టేబుల్ రామాంజులు, కానిస్టేబుల్ గంగాధర్, హెల్పింగ్ మైండ్స్ సభ్యులు కమ్మల ఆనంద్,నవీన్, పవన్,ప్రేమ్,అమీన్,అంబులెన్స్‌సుబ్బు పాల్గొన్నారు.

# కంభం తులశమ్మ జ్ఞాపకార్థం సప్తగిరి నారాయణరెడ్డి దివ్యాంగులకు కూల్ వాటర్ క్యాన్ల వితరణ

**- సేవయే లక్ష్యం - ప్రేమయే మార్గం - సప్తగిరి హోటల్ యజమాని కంభం నారాయణరెడ్డి**

**పులివెందుల మేజర్ న్యూస్:**
విభిన్న ప్రతిభావంతులలో అంతర్గత నైపుణ్యం దాగిఉంటుందని, దాన్ని గుర్తించి వెలికితీసి, వారికి సరైన శిక్షణ కల్పిస్తే, వారుసమాజానికి భారం కారని, భావిభారత భాగ్యవిధాతలుగా మారతారని, దివ్యాంగులను ఎప్పుడూ చులకనగా చూడరాదని, వారిఆత్మవిశ్వాసాన్ని ప్రతిఒక్కరూ గౌరవించాలని, అలాగే తమ కంటివెలుగు, ఇంటి వేల్పు అయిన తన సహధర్మచారిని స్వర్గీయ కంభం తులశమ్మ దివ్యాంగురాలైనప్పటికీ, మొక్కవోని ఆత్మస్థైర్యంతో, ఆప్యాయతానురాగాలతో, నిరంతరశీ శ్రమించి, తమ కుటుంబ అభ్యున్నతికి ఎంతగానో పాటు పడిందని, ఆమెవర్ధంతి సందర్భంగా ప్రతియేటా, అవయవాలులేని దివ్యాంగులకు చేయూతనం దించడం తమకెంతో సంతృప్తినిస్తోందని, భవి



ష్యత్తులో వారికి మరిన్ని సేవాకార్యక్రమాలు చేపడ తామని సప్తగిరి హోటల్ అధినేత కంభంనారా యణరెడ్డి పేర్కొన్నారు. దివంగత కంభం తులశమ్మ నాల్గవ వర్ధంతిని పురస్కరించుకొని, స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవన్‌లో ఏర్పాటుచేసిన ఒక సంస్మరణ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కంభం నారా యణరెడ్డి, వారికుటుంబ సభ్యులు తులశమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించి, ఆమెపవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం వారి కుమారుడు కంభం జగదీశ్వర్ రెడ్డి సమకూర్చిన కూల్ వాటర్ క్యాన్లను 30 మంది దివ్యాంగులకు పంపిణీ చేశారు. చల్లని మనసున్న కంభం తులశమ్మ జ్ఞాపకార్థం, రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని దివ్యాంగులకు చల్లని నీటి క్యాన్లను అందించిన కంభం కుటుంబసభ్యులకు వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘు నాథరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో సప్తగిరి హోటల్ యజమాని కంభం నారా యణరెడ్డి, వారికుమారుడు కంభం జగదీశ్వరరెడ్డి, మనవరాలు లాస్యరెడ్డి, చప్పిడి రాజారెడ్డి, మల్లికార్జునరెడ్డి, వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్య దర్శి సునీల్, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో కిసాన్ మేళా

**- అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలి: నిర్వాహకులు**

**చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ :**
తిరుపతి ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో దక్షిణ మండల స్థాయి భారీ "కిసాన్ మేళా"ను గురువారం (ఫిబ్రవరి 12) తిరుపతిలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు మరియు నెల్లూరు జిల్లాల రైతుల కోసం ఈ మేళాను తిరుపతిలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. "సమగ్ర వ్యవసాయం లాభదాయకం" అనే నినాదంతో జరిగే ఈ కిసాన్ మేళాను రైతులువిస్తృతంగాపాల్గొనిసద్వినియోగం చేసుకోవా లని నిర్వాహకులు డా. వి. సుమతి (సహ పరిశోధన సంచాలకులు)డా. కె. అంకయ్య కుమార్(కృషివిజ్ఞానకేంద్రం,ఊటుకూరు కార్యక్రమ సమన్వయ కర్త) కోరారు. ఈ మేళా గురువారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గం టల వరకు కొనసాగనుంది. మేళాలో అత్యాధునిక వ్యవసాయ పద్ధతులు, సాగు యంత్రాలు, నూతన విత్తన రకాల ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే రైతు సదస్సు ద్వారా వ్యవసాయ శాస్త్రవేత్తలతో నేరుగా చర్చించి సాగులో ఎదురయ్యే సమస్యలకు పరిష్కా రాలు తెలుసుకునే అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. నూతన సాగు పద్ధతులకు సంబంధించిన సాంకేతిక ప్రచురణల విడుదలతోపాటురైతులకోసంవ్యవసాయ అంశా లపై క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయ నున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# హిందు సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ఆర్థిక స్థోమత లేకపోవటంతో కుమారుల విన్నపం మేరకు మృతి చెందిన వారి తల్లి అంత్యక్రియలు శ్రీ కాశీ విశ్వనాథ సేవా సమితి వారు మంగళవారం నిర్వహించారు. తంబళ్లపల్లి మండలం గోపిదిన్నె పల్లె వాస్తవ్యులు జీవనోపాధి నిమిత్తం గత 20 సంవత్సరాలుగా కడప సమీపంలోని బుగ్గలేటి పల్లిలో నివాసం ఉంటున్నారు. కీర్తిశేషులు మూడేసుబ్బమ్మ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుమారులు రమేష్ నాయక్, సురేష్‌నాయక్‌లు శ్రీకాశీవిశ్వనాథసేవాసమితిసంప్రదించి తమ తల్లి అంతక్రియలుచేయుటకు బంధువులు,తమకు ఆర్థికస్తోమత లేదని ప్రాధేయ పడగా మానవత్వంతో స్పందించి శ్రీ కాశీ విశ్వనాథ సేవా సమితి ఆధ్వర్యం లోహిందూసంప్రదాయంప్రకారంఅంత్యక్రియలునిర్వహించారు. ఈ అంత్యక్రి యలు చేయుటకుఆర్థికంగాయుఎస్ఏలో ఉంటున్న ఎన్.ఆర్.ఐ గోగు పవన్ కుమార్ సహాయం అందించారు. ఈఅంత్యక్రియల్లోసంస్థప్రతినిధులుఆర్టీసీ కానిస్టేబుల్‌గుండ్లకొండరవి,రెడ్డిలక్ష్మణ్,ఆర్టీసీరిటైర్డ్ డీఎం నాగుల రాంప్రసాద్, దామోదర్,టైలర్ రవిఎలక్ట్రిషన్ మధు, గుండ్లకొండ రాఘవేంద్ర పాల్గొన్నారు

# బీసీవై పార్టీ ఆధ్వర్యంలో బీసీ సింహగర్జన పోస్టర్ విడుదల



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గం, పోరుమామిళ్లలో బీసీ సింహ గర్జన పోస్టర్ ను శివారపు నరసింహ యాదవ్ ఆధ్వర్యం లో విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీవై పార్టీ రాష్ట్ర యువజన అధ్యక్షులు తిపిరిబోయిన రమేష్ యాదవ్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు రామ్మోహన్ యాదవ్, నక్క దినేష్ యాదవ్, రాష్ట్ర యూత్ కో కన్వీనర్ లీలా కృష్ణ యాదవ్, తీపిరిబోయిన చిన్న వెంగయ్య లు పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో బిసివై పార్టీ నాయకులు శివరాపు చిన్న నరసింహులు, సూర్యనారా యణ, నరసయ్య, సుబ్రహ్మణ్యం మరియు రామచంద్రుడు పాల్గొన్నారు.

# సమాజంలో సేవలులో తనదైన ముద్ర వేస్తోన్న మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** గుర్తుతెలియని వ్యక్తి నీటిలో పడి స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ లో మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బందువులు ఎవరు ముందుకు రాకపోవడంతో పోలీసు సిబ్బంది ఫోన్ ద్వారా మేఐహెల్ప్‌యుఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ను సంప్రదిం చగా వారు వెంటనే స్పందించి మంగళవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, ఈశ్వర్ వర్ధన్ రెడ్డి, శ్రీనాథ్, గంగాధర్ పాల్గొన్నారు.

# రైల్వే ప్రయాణికుల సౌకర్యార్థం అదనపు షెడ్లు నిర్మించాలి




ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ : స్థానిక రైల్వే స్టేషన్‌లోని మొదటి, రెండవ ప్లాట్‌ఫారం లలో అదనపు షెడ్లు నిర్మించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వి.సుబ్బారెడ్డిఅన్నారు. మంగళవారం స్థానిక రైల్వే స్టేషన్ ప్రాం గణంలో రైల్వే ప్రయాణికులతో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చెమికల పద్మనాభరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎర్రగుంట్ల రైల్వే స్టేషన్ జిల్లాలోనే అధిక రాబడి గల స్టేషన్‌గా గణాంకాల్లో ఉందని అన్నారు. సౌకర్యాలలో పూర్తిగా కొరత ఏర్పడిందని అన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం మొదటి ప్లాట్‌ఫారం తూర్పువైపు, రెండవ ప్లాట్ ఫారం పడమట వైపున షెడ్లు నిర్మాణం చేపట్టా లని అన్నారు. నంద్యాల నుండి రేణిగుంట్ల వరకు ప్రయాణం చేసే డెమో రైలులో ప్రయాణం చేసే ప్రయాణికులు డెమో రైలులో టాయిలెట్స్ లేకపో వడం వలన ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. డెమో రైల్లో టైలర్స్ లేకపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రైల్వే డివిజనల్ మేనేజర్ కు వినతి పత్రం ద్వారా వారం రోజుల పాటు ప్రయాణికులు, ప్రజలతో సంతకాల సేకరించి అనంతరం గుంతకల్ లోని డిఆర్‌ఎం కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధి బృందం సంతకాలు సేకరణకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య జిల్లా నాయకులు వెంకట రాముడు, జగనన్న కాలనీ అభివృద్ధి కమిటీసభ్యులుబ్రహ్మారెడ్డి, శివారెడ్డి రమణారెడ్డి, పద్మనాభ రెడ్డి పాల్గొన్నారు.

# దరఖాస్తు చేసుకోండి

పులివెందుల మేజర్‌న్యూస్: మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షి యల్ పాఠశాల నందు 2026- 27 సంవత్సరానికి సంబంధించి ఐదవ తరగతి ప్రవేశాల కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ హరిత ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసక్తిగల జరుగుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. 5వ తరగతి ప్రవేశాలకు అలాగే ఆరో తరగతి నుండి 9వ తరగతి వరకు బ్యాక్లాగ్ ఖాళీలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు చివరి తేదీ 4 -3 =2026 ఐదవ తరగతి పరీక్షకు ఆన్లైన్ పరీక్ష 12 -4 -2026 దరఖాస్తులు ఆన్లైన్లో ద్వారా మాత్రమే సమర్పించాలన్నారు.

# మాజీ సర్పంచ్ కుటుంబానికి నల్లారి సోదరుల పరామర్శ

వాల్మీకిపురం,మేజర్‌న్యూస్ :వాల్మీకిపురం మండలంలోని చింతపర్తి గ్రామం మాజీ సర్పంచ్ గట్టగాళ్ళ రమణయ్య కుమారుడు భాస్కర (44) సోమవారం రాత్రి ఆకస్మిక మృతిచెందారు.విషయం తెలుసుకున్న మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి,పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిలు తీవ్ర దిగ్భ్రాంతి చెందారు.ఫోన్ ద్వారా రమణయ్య కుంబానికి ఓదార్పు చెబుతూ ఏ కష్టమొచ్చిన అండగా ఉంటామని అధైర్యం వద్దని భరోసా ఇచ్చారు.అలాగే పీలేరు నియోజకవర్గం సీనియర్ నాయకులు,మాజీ మార్కెట్ చైర్మన్ కంభం నిరంజన్ రెడ్డి,వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు భాస్కర్ మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తూ కుటుంబీకులను పరామర్శించారు.



# నేడు మండలంలో పలు రైతు సేవా కేంద్రాల్లో యూరియా పంపిణీ



- వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి

దువ్వూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని పలు రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు నేడు యూరి యా పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి మంగళవారం ఒక ప్రక టనలో తెలిపారు.ఈ సందర్భంగా అమర్నాథరెడ్డి మాట్లాడుతూ నేడు బుధవారం రైతు సేవ కేంద్రాల పరిధిలోకి వచ్చే గ్రామాలవివరాలుఇలా ఉన్నాయిఅని తెలిపారు. చింతకుంట-2 రైతు సేవా కేంద్రం పరిధిలోని మీర్జఖా నపల్లి, రామా పురం, సంగటి తిమ్మాయ పల్లె గ్రామా లకు,దువ్వూరు-2 రైతు సేవ కేంద్రం పరిధిలోని దువ్వూరు,ఎకోపల్లె, వెంకుపల్లె గ్రామాలకు,నీలపురం రైతు సేవా కేంద్రం పరిధిలోని దాసరిపల్లె, నీలపురం గ్రామా లకు,జిల్లెల్ల రైతు సేవ కేంద్రం పరిధిలోని జిల్లెల్ల, పెద్ద బాకరాపురం గ్రామాలకు,పెద్ద జొన్నవరం రైతు సేవ కేంద్రం పరిధిలోని నెలటూరు గ్రామానికి, ఇడమడక రైతు సేవ కేంద్రం పరిధిలోని ఇడమడక గ్రామానికిచెందినరైతులకుయూరియా పంపిణీ చేస్తు న్నట్లుఆయనతెలిపారు.యూరియాఅవసరమైన రైతులు తమ వెంట పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు తీసుకువచ్చి, ఆయా కేంద్రాల వద్ద యూరియా పొం దాలనికోరారు.ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వి నియోగించేసుకోవాలనిఅమర్నాథ్‌రెడ్డి సూచించారు.

# పప్పు ధాన్యాల దినోత్సవం



- ఆరోగ్యం, ఆహారం, రైతు జీవితం - మూడింటికీ ప్రాణం పప్పుధాన్యాలు

లింగాల మేజర్ న్యూస్: ప్రపంచవ్యాప్తంగా పప్పు ధాన్యాల దినోత్సవంను జరుపుకుంటున్నారు. మానవ ఆరోగ్యం, పోషకాహారం, పర్యావరణ పరి రక్షణ, రైతుల జీవనోపాధి అన్నింటికీ కీలకమైన పప్పు ధాన్యాల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియ జేయడమే ఈ దినోత్సవ లక్ష్యం.పప్పు ధాన్యాలు అంటే కంది, శనగ, పెసలు, మినుములు, ఎర్ర శెనగలు, ముసూర్లు వంటి పంటలు. ఇవి ప్రోటీన్, ఐరన్, ఫైబర్, విటమిన్లు, ఖనిజ లవణాలతో సమృద్ధిగా ఉండి శాకాహారులకు ముఖ్యమైన పోషకాహార వనరుగా నిలుస్తున్నాయి.ఆరోగ్యానికి వరం పప్పు ధాన్యాలు రోజువారీ ఆహారంలో భాగం కావడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు, షుగర్, రక్తపోటు వంటి సమస్యల నుంచి రక్షణ లభిస్తుంది. పిల్లల పెరుగుదల, గర్భిణీల ఆరోగ్యం, వృద్ధులపోషణకుఇవి ఎంతో ఉపయోగపడ తాయి. నేల ఆరోగ్యానికి మేలు పప్పు పంటలు భూమిలో నత్రజనిని నిల్వ చేసే లక్షణం కలిగి ఉండటం వల్ల నేల సారాన్ని పెంచుతాయి. దీంతో రసాయన ఎరువుల వినియోగం తగ్గి పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తాయి. రైతుల ఆదాయానికి ఆధారం రైతులకుతక్కువఖర్చుతోసాగుచేయగలిగే పంటలు గా పప్పుధాన్యాలు నిలుస్తున్నాయి. తక్కువ నీటితో, తక్కువ కాలంలో దిగుబడి ఇవ్వగలిగే పంటలుగా ఇవి రైతుల ఆదాయానికి భరోసా కల్పిస్తున్నాయి. ఆహార భద్రతకు బలమైన పునాది ప్రపంచంలో పెరుగుతున్నజనాభాకుపోషకాహారం అందించడం లో పప్పు ధాన్యాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువ కలిగిన ఆహారం అందించడం ద్వారా పేదరిక నిర్మూలనకు కూడా తోడ్పడుతున్నాయి. ఈ పప్పు ధాన్యాల దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ రోజువారీ ఆహారంలో పప్పు ధాన్యాలను ఎక్కువగా వినియోగించి, ఆరోగ్యవంతమైన జీవనానికి అడుగులు వేయాలని వైద్యులు సూచిస్తున్నారు.

# ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేద్దాం

మోడీ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం



రాజంపేట మేజర్ న్యూస్: ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో రాజంపేట బైపాస్ రోడ్డు ఏఐటీయూసీ కార్యాలయం వద్దసమ్మె కరపత్రాలు విడుదల ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్వేలు రవికుమార్ ఏఐటీ యూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ సికిందర్ మాట్లాడుతూ నరేంద్రమోదీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ ఎజెండాను మరింత నిర్దాక్షిణ్యంగా అమలుజరుపుతున్నారని 2025 నవంబర్ 21వ తేదీ నుండి 4 కార్మిక కోడ్లను అమలుచేయాలని పూనుకోవడాన్ని నిరసిస్తూ ఫిబ్రవరి 12న కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి కార్మికులు పోరాడి, అనేక త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులన్నిటినీ రద్దు చేయాలని మోడీ భావించారని. రాజ్యాంగ స్ఫూర్తినీ, సుప్రీంకోర్టుతీర్పులనూ, ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ మార్గదర్శకాలన్నిటిని భూస్థాపితంచేయాలనిమోడీప్రభుత్వం ఉన్నదన్నారు.కార్మికుల్ని కట్టుబానిసలుగా మార్చాలనుకున్నారు. నాలుగు కార్మిక కోడ్ల అమలు ప్రాథమిక హక్కులన్నింటికీ సవాలుగా మారనున్నది. కార్మిక కోడ్లు అమలులోకి వస్తే 8గంటల పనిదినం, కనీస వేతనాలు, సామాజిక భద్రత, సంఘం పెట్టుకునే హక్కు సంఘాల రిజిస్ట్రేషన్లు, సంఘాల గుర్తింపు, సమిష్టి బేరసారాల హక్కు, సమ్మె హక్కు, ఆందోళనలు చేసే హక్కు అన్నీ తీవ్రమైన ప్రమాదంలో పడిపోతాయన్నారు,ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వివి రమణ, శంకర్ ఏఐటీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ. పరామయ్యగారి సుబ్రహ్మణ్యం ఉప్పు, చంద్ర. సురేష్, అజయ్, శివ, రాఘవ, సుబ్బరాయుడు, అంకయ్య మనోహర్ మనీ రవి పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం చేయాలి

▪ నిరసన ధర్నా విజయవంతం చేద్దాం ▪ ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు నర్రెడ్డి సంగమేశ్వరరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలైన వివిధ ఆర్థిక అంశాలపై ప్రభుత్వం పరిష్కారంచేయాలని ఎస్టీయూఏపీ రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్రెడ్డి సంగమేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల సందర్భంలో కూటమి ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆర్థికపరమైన అంశా లపై హామీ ఇస్తూ మేనిఫెస్టోలో అనేక అంశాలను చేర్చారన్నారు. 12వ పీఆర్సీ గడిచిన 31 నెలలుగా ఆర్థిక ప్రయోజనానికి నోచుకోలేదన్నారు. వీటిపై కమిషన్‌నియమించి 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అలాగే పెరిగిన ధరలకు అనుగుణంగా నాలుగు డీఏ లను ప్రకటించాల్సి ఉండగా కేవలం ఒకటి మాత్రమే ప్రకటించి ప్రభుత్వం చేతులు దులు పుకుందని తెలిపారు. బకాయిలపై స్పందన లేదని, పాత పెన్షన్ విధానాన్ని అమలుకు మెమో 57 ప్రకారం 2003 డీఎస్సీ వారిని పాత పెన్షన్ లోకి తీసుకోవాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉందన్నారు.అంతేకాకుండా వివిధ ఆర్థిక అంశాలు పెండింగ్‌లోఉన్నప్పటికీప్రభుత్వం నిర్లిప్తత, నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందన్నారు. ఆయా ఆర్థిక అంశాల సాధనకు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఉద్యమాలను తీవ్రస్థాయిలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈనెల 13న కడప కలెక్టరేట్ వద్ద నిరసన ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు.



## మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి జన్మదినం సందర్భంగా వైభవంగా బండలాగుడు పోటీలు

లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని దొండ్లవాగు గ్రామంలో మంగళవారం పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని, లింగాల మండల టీడీపీ ఇన్‌చార్జ్ దేవిరెడ్డి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో బండలాగుడు పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలను ముఖ్య అతిథిగా హాజరైన మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ప్రారంభించారు. అలాగే వేంపల్లి మండల పరిశీలకులు అజ్జుగుట్టు రఘునాథ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.డి ఎస్ ఆర్ వేర్ హౌస్ క్రీడా ప్రాంగణంలో దేవి రెడ్డి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి.

## పీకేయం ఉడా చైర్మన్ సురేష్ బాబును కలిసిన టీకేఎన్



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పలమనేరు,కుప్పం,మదనపల్లి(పికేయం ఉడా) చైర్మన్ సురేష్ బాబును ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి తుమ్మల కృష్ణప్ప నాయుడు (టికేఎన్) మర్యాదపూర్వకంగా కలిశారు.మంగళవారం మదనపల్లిలోని ఉడా కార్యాలయంలో చైర్మన్ సురేష్ బాబుకు పూల బొకే అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రియల్ ఎస్టేట్ రంగంలో తాను ఎదుర్కొంటున్న సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు.తనకు ఉడా సహకారం అందిస్తే,తాను వేసిన వెంచర్ల ద్వారా రూ.13కోట్ల రూపాయలు ఉడాకు ఆదాయం వస్తుందని టీకేఎన్ తెలియజేశారు. రెవెన్యూ, మైనింగ్, ఫారెస్ట్, పంచాయతీరాజ్, మండల పరిషత్,మున్సిపాలిటీ,ఇరిగేషన్ శాఖల నుండి తన వ్యాపారానికి ఆటంకం వస్తోందని,లేనిపోని నిబంధనలతో తన వ్యాపారాన్ని నష్టం కలిగిస్తున్నారని చైర్మన్ దృష్టికి తెచ్చారు.అన్ని అనుమతులు సక్రమంగా ఉన్న ఏదో సమస్య చూపి తన వ్యాపారాన్ని అడ్డుకుంటున్నట్లు తెలియజేశారు.దీనివల్ల మదనపల్లెలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలంటే తనకు భయం వేస్తుందని,ఈ సమస్యలన్నిటిని పరిష్కారం చేయాలని కోరారు.స్పందించిన చైర్మన్ సురేష్ బాబు ఉన్నతాధికారులతో మాట్లాడి మీ సమస్యను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.

## నిరుపేదలకు సేవచేయడం ప్రతి ఒక్కరి బాధ్యత

### – ఉచిత వైద్యశిబిరానికి అనూహ్య స్పందన

### – స్టేట్ టాక్స్ కమిషనర్ విశ్వనాథ రెడ్డి,ఇంద్రనాథ్ పిలుపు

వాల్మీకిపురం,మేజర్ న్యూస్ : సమాజంలో ప్రతి ఒక్కరూ తమకు ఉన్న సామర్థ్యాన్ని అనుసరించి నిరుపేదలకు సేవ చేయడం బాధ్యతగా తీసుకోవాలని స్టేట్ టాక్స్ కమిషనర్ విశ్వనాథ రెడ్డి,విశ్వమైత్రి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ ఇంద్రనాథ్ పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక తోటవీధిలో విశ్వమైత్రి ఇంగ్లీషు మీడియం హైస్కూల్ నందు మదనపల్లె స్వాస్థ్య ఆసుపత్రి బృందంచే నిర్వహించారు.ఈ వైద్య శిబిరానికి పట్టణంతో పాటు పరిసర గ్రామీణ ప్రాంతాల నుంచి విశేష స్పందన లభించింది.సుమారు 120 మందికిపైగా రోగులకు వైద్యులు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించి,అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యం వ్యాపారం కాకుండా సేవగా మారాలి. ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండెంట్ ఇంద్రనాథ్, డాక్టర్లు నిరోషా,చంద్ర,ఆసుపత్రి సిబ్బంది, యువత, వాలంటీర్లు,స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# అఖిల భారత రెడ్డి సంఘంలో ఇరువురు నియామకం

### – పోరుమామిళ్ల రైతువిభాగం మండల అధ్యక్షులుగా అంబవరం వెంకటరెడ్డి

### – బి.కోడూరు రైతు విభాగం అధ్యక్షులుగా వెంకటరెడ్డి నాగిరెడ్డి

### – ఏబిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి

### – రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంచాల సుధాకర్ రెడ్డి

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** అఖిల భారత రెడ్డి సంఘం లో పలువురిని నియమించినట్లు అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులునారుపల్లె జగన్ మోహన్ రెడ్డి తెలిపారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ అఖిల భారత రెడ్డి సంఘంలో ఇరువురుని నియమించి వారికి నియామక పత్రాలు అందజేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంచాల సుధాకర్ రెడ్డి లు తెలిపారు. వైయస్సార్ కడప పోరుమామిళ్ల మండలానికి చెందిన అంబవరం వెంకటరెడ్డి ని పోరుమామిళ్ల మండల రైతు విభాగం అధ్యక్షులుగా,బి. కోడూరు మండలానికి చెందిన వెంకట్ రెడ్డి నాగిరెడ్డి ని బి. కోడూరు రైతు మండల విభాగం అధ్యక్షులుగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంచాల సుధాకర్ రెడ్డి లు తెలిపారు.ఈ సందర్భంగా రెడ్డి సంఘం రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ వివిధ పదవులు పొందిన వారికి అఖిల భారత రెడ్డి సంఘము తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు అని తెలిపారు.మీ నాయకత్వంలో రెడ్డి యువత, మహిళాలు ఐక్యంగా ముందుకు సాగి, సమాజాభివృద్ధి దిశగా మరింత కృషి చేస్తారని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాము.

### రెడ్డి సమాజం ఐక్యమే మన బలం

మీ సేవా ప్రయాణం విజయవంతం కావాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాము అని తెలిపారు.పదవులు పొందిన వారు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో పదవులు ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురుకూటి రామభూపాల్ రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొన్నపురెడ్డి శకుంతల రెడ్డి, జిల్లా అధ్యక్షులు మంచాల రాజశేఖరరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంచాల సుధాకర్ రెడ్డి,జిల్లా రైతు విభాగం అధ్యక్షులు చపాటి సుదర్శన్ రెడ్డి ఇతర రాష్ట్ర, జిల్లాల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అనివారు అన్నారు


అంబవరం వెంకటరెడ్డి


వెంకటరెడ్డి నాగిరెడ్డి

# తిరుపతి నుండి గల్ఫ్ , ఇతర దేశాలకు నేరుగా అంతర్జాతీయ విమాన విమాన సర్వీసుల కల్పించండి

### పార్లమెంట్ నందు డిమాండ్ చేసిన ఎంపీ మేడా రఘునాథరెడ్డి



నందలూరు మేజర్ న్యూస్: తిరుపతి విమానాశ్రయం నుండి గల్ఫ్,యూరప్,అమెరికా మరియు అబుదాబి దేశాలకు నేరుగా అంతర్జాతీయ సర్వీసులను ప్రారంభించాలని"రాజ్యసభ సభ్యులు ఎంపీ మేడా రఘునాథరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్ లోని వైఎస్సార్ కడప, అన్నమయ్య,నెల్లూరు, చిత్తూరు మరియు అనంతపురం జిల్లాలకు చెందిన ప్రజలు అత్యధిక సంఖ్యలో గల్ఫ్, యూరప్ మరియు పాశ్చాత్య దేశాలలో ఉపాధి పొందుతున్నారని మరియు ఈ ప్రాంతాలనుండి ప్రయాణీకులు ఉన్నత విద్య, ఉద్యోగరీత్యా, వ్యాపారం కోసం తరచుగా ప్రయాణిస్తుంటారని, తిరుపతి నుండి నేరుగా అంతర్జాతీయ కనెక్టివిటీ లేకపోవడం వలన చెన్నై, బెంగళూరు , హైదరాబాద్ కు వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఇది అనవసరమైన ఆర్థిక భారాన్ని ముఖ్యంగా ఉపాధి కోసం వెళ్ళేవారికి ఆర్థిక పరమైన భారాన్ని ఎక్కువ ప్రయాణ సమయాన్ని సీనియర్ సిటిజెన్ లకు, మహిళలు , పిల్లలకు మరింత ఇబ్బందిగా మారిందని తెలిపారు. ఇదే కాకుండా దేశంలోని అత్యంత ముఖ్యమైన ఆధ్యాత్మిక క్షేత్రం అయినా తిరుమలకు పాశ్చాత్య దేశాలలో నివసిస్తున్న ఎన్నారైలు నేరుగా తిరుపతికి రావడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. కావున ప్రయాణీకుల ప్రయోజనాల దృష్ట్యా , ప్రాంతీయ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని తిరుపతి నుండి నేరుగా గల్ఫ్ , వివిధ దేశాలకు నేరుగా అంతర్జాతీయ సర్వీసులను వీలైనంత త్వరగా ప్రారంభించేలా విమానయాన సంస్థలు , విమానాశ్రయ అధికారులతో సమన్వయం చేసుకొని అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆక్రమణలోని డీ.కే.టీ.ప్రభుత్వ,పట్టా భూములపై వెంటనే సమగ్ర సర్వేతో ప్రక్షాళన చేపట్టాలి

### రీ సర్వేలో హక్కు దారులకు నేటికీ పట్టాదారు పాసు పుస్తకాలు అందించని వైనం – మాజీ సర్పంచ్ కడప రమణారెడ్డి డిమాండ్



**కలసపాడు మేజర్ న్యూస్** కలసపాడు మండలం లో రహదారులు, ఆయకట్టు భూములలోనికి వెళ్ళే రస్తాలు, కాలువలు,శ్మశానాలు తదితర సకల రెవెన్యూశాఖ సమస్యలను, భూ రీసర్వే, ద్వార నైనా పక్కాగాతేల్చి,ఫీల్డ్ లో మరియూ ,రెవెన్యూశాఖ రికార్డుల యందు ఉన్నది ఉన్నట్లు పూర్తిగా విడకొట్టి, శాశ్వత పరిష్కారం చేపట్టి గ్రామాలలోప్రజలకు, సమస్యలు, కక్షలు లేకుండ చేయాల్సినబాధ్యత రెవెన్యూశాఖ అధికారులపై ఎంతైనా ఉన్నదని, తెల్లపాడు మాజీ సర్పంచ్ కడప రమణారెడ్డి, అధికారులను కోరారు.మంగళ వారం ఆయన నేటి సూర్య ప్రతినిధి తో మాట్లాడుతూ కలసపాడు మండలంలో వాస్తవంగా పూర్వం నుండి ప్రజలు, రైతులు సకల సౌకర్యాలకు వినియోగిస్తున్న, ఏ.డబ్లి.యు.తదితర ప్రభుత్వభూములను ఫీల్డ్ కు వెళ్లి చూచిన తర్వాత రస్తాలుతదితర అవసరాలకు వదలి ఏ రైతుకైనా ఇవ్వాల్సిన డీ కే టీ పట్టాలను చట్ట విరుద్ధంగా, కాసులకు కక్కుర్తి పడి రాజకీయ నాయకుల ఒత్తిడికి, లోబడి, ఎలాంటి విచారణ లేకుండ, రెవెన్యూ అధికారులు, ఆఫీస్ ల్లో కూర్చుని ,కేవలం రెవిన్యూ రికార్డుల్లో ఖాళీగా, ఉన్న ప్రభుత్వ భూములకు హక్కు పత్రాలు ఇచ్చి,ప్రతి గ్రామంలో ప్రజలకు90% తగాదాలు రెవెన్యూశాఖ లోని కొంత మంది అక్రమ సంపాదనకు అలవాటు పడిన అధికారులు చేసిన తప్పిదాలే కాబట్టి ప్రాధానరహదారులుఆయకట్టు రస్తాలు శ్మశానాలు, కాలువలువంటితదితరప్రజలకు, రెవెన్యూపరమైన సౌకర్యాలకు , ఏ రైతు ఆక్షేపణ లేకుండా, రెవెన్యూశాఖ రికార్డుల యందు,పొందు పరచాలి. నిష్పక్షపాతంగా ఎలాంటి రాజకీయాలకు, లంచాలకు తలొగ్గ కుండా, రెవిన్యూ శాఖ అధికారులు చేసిన తప్పులను సరిదిద్దే అవకాశాలు మీకే ఇచ్చినందున ,ఇప్పటికైన, భూ రీసర్వే, చుట్టుపక్కల రైతుల సమక్షంలోజరిగినతర్వాత ప్రతి గ్రామంలో గ్రామ సభ జరిపి రికార్డులలో పొందు పరచి ,గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత రెవెన్యూశాఖ అధికారులదేనని ఒక రైతుగా ప్రజల తరపున తెలియ చేస్తున్నామన్నారు. అధికారులు వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నామని రమణారెడ్డి డిమాండ్ చేశారు.

## నేడు బి కోడూరులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక..

### రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్..

బి కోడూర్ మేజర్ న్యూస్ : బద్వేల్ నియోజకవర్గం లోని బి కోడూర్ మండల స్థానిక రెవెన్యూ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదికను



బుధవారం నిర్వహిస్తున్నట్లు బి కోడూర్ మండల రెవెన్యూ అధికారి తెలిపారు. బి కోడూరు మండల పరిధిలోని రెవెన్యూ పరంగా ఏవైనా సమస్యలు ఉంటే బాధితులు రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాన్నికి బద్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ పర్యవేక్షణలో సమస్యలను ఈ వేదిక ను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖల మండల అధికారులు పాల్గొంటారు. కావున మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు.

## హార్దిక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల

రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : మైసూరువారి పల్లి గ్రామపంచాయతీ రాజీవ్ నగర్ కు చెందిన వైయస్సార్సీపీ యువ నాయకులు రాజ బోయిన కిరణ్ కుమార్ తమ్ముడు రాజబోయిన రూపేష్ కుమారుడు హార్థిక్(బాలుడు)మొదటి జన్మదిన సందర్భంగా బాబును ఆశీర్వదించి మిఠాయి అందజేసి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసిన లివైయస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిఉ కోడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఒ మాజీ శాసనసభ్యులు కొరుముట్ల శ్రీనివాసులు గారులి ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాదినేని వెంకటరెడ్డి, కొరముట్ల శేఖర్,దామర్ల సిద్దయ్య, డివి రమణ, వంశి, రమణ, తదితరులు పాల్గొన్నారు.

